## జన్మభూమి ప్రతిజ్ఞ

నేను జన్మభూమి సమగ్ర అభివృద్ధి
మహోద్యమంలో పాల్గొని, నిస్వార్థంతో,
నీతి నిజాయితీతో, పట్టుదలతో,
నిరంతర కృషితో, అందరి
సహకారంతో,
నవసమాజ నిర్మాణంకోసం
నా వంతు బాధ్యతను
నిర్వహిస్తానని
జన్మభూమి సాక్షిగా
ప్రతిజ్ఞ చేస్తున్నాను.












జై జన్మభూమి - జైజై జన్మభూమి

VAMSI, 040-23311858

19వ విడత

# రైతు - మహిళా జన్మభూమి









R2 A5
10014

జూలై 1 నుండి 10, 2003 వరకు



# వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక



**2003-2004 సంవత్సరానికి**
**ఆహార ధాన్యాల**
**ఉత్పత్తి లక్ష్యము : 166 ల.మె.ట**
**ఉపకరణ పంపిణి ప్రణాళిక**

ఎ.విత్తనము : ఖరీఫ్ - 2003

| విత్తనము | పంపిణీ లక్ష్యము(క్వింటాలు) | విత్తనము | పంపిణీ లక్ష్యము (క్వింటాలు) |
|---|---|---|---|
| 1. 50 శాతం రాయితీ పచ్చిరోట్ట | 50,000 | 7. ప్రత్తి | 24,640 |
| 2. వరి | 6,50,963 | 8. పెసర | 10,000 |
| 3. జొన్న | 9,109 | 9. మినుము | 4,500 |
| 4. మొక్కజొన్న | 53,100 | 10. వేరుశనగ | 3,50,000 |
| 5. కంది | 11,165 | 11. ఆముదము | 13,310 |
| 6. ప్రొద్దు తిరుగుడు | 9,148 | 12. నువ్వులు | 450 |
| | | 13. సోయాచిక్కుడు | 34,000 |

బి. ఎరువులు:11,20,000 మెట్రిక్ టన్నులు (పోషక విలువలు

సి. సస్యరక్షణ మందులు:3,600 మెట్రిక్ టన్నుల (మూల పదార్థాలు)

డి. 75 శాతం రాయితీపై జిప్సమ్ సరఫరా

I. వేరుశనగ పైరుకు సూక్ష్మపోషకముగా : 80,000మె.ట

II చౌడు భూములలో భూసారపునరుద్ధనకై: 20,000మె.ట

ఇ. వరి, వేరుశనగ పైరులలో ఉత్పాదకత పెంచుటకు 1,60,000హె. వరి మరియు 80,000 హె. వేరుశనగకు సరిపడ 10,000 మె.ట జింక్ సల్ఫేట్, 50 శాతం రాయితీపై సరఫరా చేయబడును.

ఎఫ్. వ్యవసాయ యాంత్రీకరణ ప్రణాళికలో రూ.5.35 కోట్ల వ్యయముతో 33.33 శాతం రాయితీపై 50,000 వ్యవసాయ పరికరములు సరఫరా చేయబడును.

జి. మొదటి దశ సూక్ష్మ నీటి పారుదల పథకం క్రింద 2,50,000హె.లలో తుంపర/బిందు సేద్యము చేయుటకు 50 శాతం రాయితీపై స్ప్రింకర్లు మరియు డ్రిప్పు యూనిట్లు సరఫరా చేయబడును.

(ఒక రైతుకు గరిష్ఠ పరిమితి 50,000 రూ.రాయితీగా నిర్ణయించబడింది.

హెచ్. పంట ఋణాల ప్రణాళికలో స్వల్పకాలిక పంట ఋణాల నిమిత్తం 9,668 కోట్ల.రూపాయలుగాను, మధ్యన్త దీర్ఘకాళిక ఋణాలకు 1,514 కోట్ల రూపాయలుగాను నిర్ణయించబడింది.

ఐ. పంటల మార్పిడిపై సెంకేతిక సూచనలు:

- బావుల క్రింద వరి పైరుకు బదులుగా ఆరుతడి పంటలు వేయుట.
- ఎర్రనేలలో ప్రత్తి పంటకు బదులుగా వేశుశనగ సాగుచేయుట.
- నల్లరేగడి నేలలో వేరుశనగ పైరుకు బదులుగా ప్రత్తి /సోయాచిక్కుడు సాగు.

జె. రెండు లక్షల రైతు మిత్ర స్వయం సేవక సంఘాలు సన్న చిన్నకారు రైతులకై ఏర్పాటు చేయబడును. ఒక్కొక్క సంఘానికి మొదటి దశలో 2,500రూ॥లు గ్రాంటుగాను, ఆరు నెలల తదనంతరం 15,000 రూ॥లు వారి పొదుపుపై మ్యాచింగ్ గ్రాంట్‌గాను మంజూరు చేయబడును.

**వ్యవసాయ శాఖ**
**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము**

## విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | రైతులకు నూతన సంక్షేమ సేవలు | 02 |
| 2. | వ్యవసాయం | 05 |
| 3. | నాణ్యమైన విత్తనాల సరఫరా | 07 |
| 4. | మార్కెటింగ్ | 08 |
| 5. | ఉద్యాన వనాలు | 12 |
| 6. | మత్స్యకారుల సంక్షేమం | 13 |
| 7. | పశుసంవర్ధక కార్యక్రమాలు | 15 |
| 8. | పాడి పరిశ్రమాభివృద్ధి | 16 |
| 9. | సహకార రంగం | 18 |
| 10. | సాగునీటి సౌకర్యాలు | 18 |
| 11. | మైక్రో ఇరిగేషన్ | 28 |
| 12. | సాగునీటి సంఘాలు | 29 |
| 13. | మహిళలకు నూతన సంక్షేమ సేవలు | 30 |
| 14. | మహిళాభివృద్ధి - శిశు సంక్షేమం | 31 |
| 15. | స్వయం సహాయక బృందాల ద్వారా సాధికారత | 35 |
| 16. | మహిళల ఆరోగ్య పరిరక్షణకు "దీపం" | 38 |
| 17. | గ్రామీణ పేదరికం నిర్మూలించే వినూత్న "వెలుగు" | 38 |
| 18. | రైతులు, మహిళలకు నూతనసేవల జి.ఓ.లు | 41 |

## రైతులకు నూతన సంక్షేమ సేవలు

- ★ ఇన్‌పుట్ సబ్సిడీ
- ★ వడ్డీ మాఫీ
- ★ రైతుమిత్ర సంఘాలు
- ★ మత్స్యకారులకు ఆర్థిక సహాయం
- ★ పశుగణాభివృద్ధి కొరకు కేటాయింపులు

### ఇన్‌పుట్ సబ్సిడీ

**విత్తనాలు :**

- కాయ ధాన్యాలు, పప్పు ధాన్యాలు, చమురు గింజల విత్తనాలు 50 శాతం సబ్సిడీపై ఒక లక్షా 30 వేల క్వింటాళ్లు సరఫరా.
- 2003 ఖరీఫ్‌లో రూ.24.85 కోట్ల సబ్సిడీతో 3.5 లక్షల క్వింటాళ్ల వేరుశనగ విత్తనాల సరఫరా.
- 2003 ఖరీఫ్‌లో రూ.2.01 కోట్ల సబ్సిడీతో 33,540 క్వింటాళ్ళ సోయాబీన్ విత్తనాల సరఫరా.

**జిప్సం :**

- రూ.6 కోట్ల సబ్సిడీతో ఒక లక్ష టన్నుల జిప్సం ఎరువు సరఫరా.

**చిరుపోషకాలు :**

- రూ.10 కోట్ల సబ్సిడీతో 10,000 టన్నుల చిరుపోషకాలు (జింక్ సల్ఫేట్) సరఫరా.

**రైతులకు పంటల బీమా :**

- రూ.250 కోట్ల బీమా క్లెయిములు పరిష్కరించడం జరుగుతుంది.
- 7 లక్షల మంది రైతులకు ప్రయోజనం.
- రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.110 కోట్ల విడుదల.
- రైతులకు లభించవలసిన మొత్తం వెంటనే వారి ఎక్కౌంట్లలో జమ అయ్యే విధంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ.





### రైతుమిత్ర సంఘాలు ఏర్పాటు :

- 2 లక్షల రైతుమిత్ర గ్రూపుల ఏర్పాటు దశలవారీగా
- ప్రతి గ్రామ పంచాయతీలో సుమారు 8-10 గ్రూపుల ఏర్పాటు.
- ఒక్కొక్క గ్రూపులో దాదాపు 15 మంది సభ్యులు.
- వ్యవసాయ విస్తరణాధికారికి, రైతులకు నడుమ వారధిగా పనిచేస్తాయి.
- శాస్త్రీయ వ్యవసాయ పద్ధతుల గురించి సంప్రదింపులు, చర్చలు.
- వ్యవసాయ సాగు అవసరాల అంచనా.
- తాజా సాంకేతిక విధానాలను పొలాల్లో ప్రవేశపెట్టడం.
- మట్టి నమూనా పరీక్షా శిబిరాలు, పశు ఆరోగ్య శిబిరాలు మొదలగు విభిన్న సేవలు అందించడం.
- రూ.350 కోట్లు వ్యయం
- పొదుపు, పనితీరు ప్రాతిపదికగా బ్యాంకు లింకేజికి ఏర్పాట్లు మరియు రూ.15,000/- మ్యాచింగ్ గ్రాంటు ఏర్పాటు.
- గ్రూపు ఏర్పాటైతే, రూ.2,500 గ్రాంటు మంజూరు.

### వడ్డీ మాఫీ :

- 2002 ఖరీఫ్ రుణాలకు సంబంధించి - కరువు ప్రాంతాలలో 100 శాతం వడ్డీ మాఫీ - తద్వారా రూ.128 కోట్లు నిధులు వెచ్చింపు.
- కరువు ప్రాంతాలుగా ప్రకటించని చోట్ల వడ్డీలో 5 శాతం రిబేటు - తద్వారా రూ.22 కోట్లు నిధులు వెచ్చింపు.
- దీర్ఘకాలిక రుణాల ప్రస్తుతపు వాయిదాకు సంబంధించి - కరువు ప్రాంతాలలో దీర్ఘకాలిక, మధ్యకాలిక రుణాలపై 100 శాతం వడ్డీ మాఫీ - తద్వారా రూ.125 కోట్లు వెచ్చింపు.
- కరువు ప్రాంతాలుగా ప్రకటించని చోట్ల వడ్డీలో 5 శాతం రిబేటు - తద్వారా రూ.30 కోట్లు వెచ్చింపు.
- స్వల్పకాలిక రుణ బకాయిల అపరాధ వడ్డీ 100 శాతం మాఫీ - తద్వారా రూ.43.80 కోట్లు వెచ్చింపు.

- దీర్ఘకాలిక, మధ్యకాలిక రుణ బకాయిల అపరాధ వడ్డీ 100 శాతం మాఫీ - తద్వారా రూ.52.20 కోట్లు వెచ్చింపు.
- 2002కు పూర్వం తీసుకున్న దీర్ఘకాలిక రుణాలపై మూల వడ్డీ (బేసిక్ ఇంటరెస్ట్)లో 3 శాతం రాయితీ - తద్వారా రూ.100 కోట్లు వెచ్చింపు.
- పంటల బీమా క్రింద పరిహారం చెల్లింపులో ప్రభుత్వం ద్వారా రూ.100 కోట్లు భాగస్వామ్య వ్యయం.
- సహకార పరపతి సంస్థలలోని సభ్యులకు మొత్తం రూ.500 కోట్లు మేరకు సహాయం.

## మత్స్యకారులకు ఆర్థిక సహాయం :

- మైక్రో ఫైనాన్స్ కింద రూ.10 కోట్ల ఖర్చుతో 40,000 మంది మత్స్య కార్మికులకు ఆర్థిక సహాయం.
- రూ.15 కోట్ల ఖర్చుతో 5000 మందికి ఔట్‌బోర్డ్/ఇన్‌బోర్డ్ మోటార్లకై ఆర్థిక సహాయం.
- మత్స్య కార్మికులకు 5000 ఇళ్ళ నిర్మాణం

## పశుగణాభివృద్ధి కొరకు కేటాయింపులు :

- రూ.80 కోట్ల ఖర్చుతో గొర్రెలు, మేకల్ని మేపడానికై పచ్చికబయళ్ళకు సమీకృత పథకం కింద భూమిని చూపడం.
- 10,000 గొర్రెల పెంపకందార్ల గ్రూపుల ఏర్పాటు.
- దక్కాని, నెల్లూరి రకాలకు చెందిన 20,000 గొర్రెల పెంపకం యూనిట్లకు ప్రయోజనం.
- రూ.7.50 కోట్ల ఖర్చుతో గొర్రె బొచ్చు నేసే యంత్రాలు, గొర్రెల్లో డీవర్మింగ్ పరికరాలు.
- ఒక లక్షమంది లబ్ధిదార్లకు ప్రయోజనం.
- 120 లక్షల గొర్రెలకు రూ.6 కోట్ల ఖర్చుతో డీవర్మింగ్, టీకాలు.
- 6 లక్షల మందికి ప్రయోజనం.





# వ్యవసాయం

భౌగోళికంగా, జనాభా పరంగా ఆంధ్రప్రదేశ్ దేశంలో ఐదో అతిపెద్ద రాష్ట్రం. రాష్ట్ర స్థూల జాతీయ ఉత్పత్తి (జి.డి.పి)లో 19 శాతం వ్యవసాయ రంగం ఆక్రమించింది. రాష్ట్ర జనాభాలో 64.55 శాతం మందికి వ్యవసాయ రంగమే ఉపాధి కల్పిస్తోంది.మన ఆర్థిక ప్రగతిలో కీలకపాత్ర వహిస్తున్న వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యాన్ని, ప్రాముఖ్యాన్ని కల్పిస్తున్నది. పెరుగుతున్న జానాభాకు అనుగుణంగా వ్యవసాయ ఉత్పత్తులను పెంచుకోవలసిన అవశ్యకత ఎంతైనా వుంది. అందుకే దేశానికి వెన్నెముక అయిన రైతన్న సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెట్టింది. నూతన వ్వవసాయ విధనంతో పాటు పలు విప్లవాత్మక పరిణామాలు ఎన్నో ఇటీవల కాలంలో చోటుచేసుకున్నాయి. రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న కరువును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టింది.



- 2002-2003లో 104.86 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు ప్రతికూల పరిస్థితులలో ఉత్పత్తి జరిగింది.
- 2003-2004 సంవత్సరంలో 166 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించడం జరిగింది.
- 2003-2004 సంవత్సరానికి టర్మ్‌లోను రూ.1514 కోట్లు గాను, పంట రుణం రూ.9668 కోట్లు గాను నిర్ధారించడమైనది.
- ప్రతి జిల్లాలో 2 చొప్పున వ్యవసాయ సలహా కేంద్రాలను ప్రారంభిస్తున్నారు.
- 2002-2003లో 14.87 లక్షల క్వింటాళ్ల మేరకు వివిధ రకాల విత్తనాలను సరఫరా చేయడం జరిగింది. 2002-2004లో 14.49 లక్షల క్వింటాళ్ల విత్తనాలను సరఫరా చేయాలని ప్రతిపాదించారు.
- 2003-04లో 22.40 మెట్రిక్ టన్నుల ఎరువులను సరఫరా చేయాలని ప్రతిపాదించారు.
- రాష్ట్రంలో 25030 రైతుల క్లబ్‌లను నెలకొల్పారు. ఒక్కో క్లబ్‌కు 1500 రూపాయల చొప్పున 60.45 లక్షల రూపాయలు సమకూర్చడం ద్వారా 4030 రైతుల క్లబ్‌లను పటిష్టపరచడం జరిగింది.
- తేజ టీవీలో ప్రతిరోజూ గంట పాటు రైతుమిత్ర' కార్యక్రమం ప్రసారం అవుతోంది. ఒక

అరగంటసేపు ఫోన్ ద్వారా రైతుల సందేహాలకు సమాధానాలు ఇస్తున్నారు. అరగంటసేపు ఇతర వ్యవసాయ విశేషాలను రికార్డు చేసి ప్రసారం చేస్తున్నారు.

- రైతులకు ప్రయోజనకారిగా గ్రామాల్లో 30582 బ్లాక్ బోర్డులు ఏర్పాటు చేశారు. వ్యవసాయ అధికారులు, ఎ.ఇ.ఓ.లు గ్రామాలు సందర్శించినపుడు ఈ బ్లాక్ బోర్డులపై రైతులకు ఉపయుక్త సమాచారాన్ని పొందుపరుస్తున్నారు.
- రైతుల సంస్థలు, స్వచ్ఛంద సంస్థల ద్వారా వ్యవసాయ సలహా పూర్వక సేవలు అందిస్తున్నారు.
- పంటలపై చీడపురుగులు సోకకుండా నిరోధించేందుకు ధాన్యం, వేరుశనగ, పత్తి మొదలైన ప్రధాన పంటలకు ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయి.
- 2003-04లో 5 లక్షల మట్టి నమూనాలను సేకరించి రెండు నెలల్లో ఆ నమూనాలను విశ్లేషించాలని ప్రతిపాదించారు.
- 2003-04లో ఎ.పి. మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ కింద 40 వేల హెక్టార్లలోని వ్యవసాయ పంటలకు స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించారు.
- నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవలసిన అవసరాన్ని నొక్కి చెప్పేందుకు పలు కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. జల చైతన్య కార్యక్రమం కింద 2003-04 సంవత్సరానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగింది. జల సంరక్షణపై రైతులను చైతన్యపరచటానికి పెద్దఎత్తున ప్రచారం చేపట్టనున్నారు. వ్యవసాయ శాఖ నిర్వహించే అన్ని శిక్షణ కార్యక్రమాల్లో జలచైతన్యం అంశాన్ని కూడా చేరుస్తున్నారు.

## కనీస మద్దతు ధరలు

- రైతులకు కనీస మద్దతు ధరలు అందించే విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది.
- 1990-91 లో 33.22 లక్షల టన్నుల బియ్యం సేకరించగా 2000-2001 సంవత్సరంలో గతంలో ఎన్నడూ లేనంత స్థాయిలో 71.22 లక్షల టన్నుల బియ్యం సేకరించారు.
- కామన్ వెరైటీ క్వింటాలుకు 530 రూపాయలు కాగా, గ్రేడ్-ఎ క్వింటాలుకు 560 రూపాయలు.
- ఎఫ్.సి.ఐ., రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, మార్క్‌ఫెడ్‌ల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 348 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు.
- రైతులు మద్దతు ధర పొందేందుకు ఎఫ్.సి.ఐ. రాష్ట్ర పౌర సరఫరాల సంస్థలు వేలం పాలటో పాల్గొనేలా చర్యలు తీసుకున్నారు.
- ఎఫ్.సి.ఐ. కి అనుగుణంగా లేని ధాన్యాన్ని మిల్లర్లు తిరస్కరించకుండా వేల్యూకట్‌తో





అంగీకరించేలా ఉత్తర్వులు జారీచేశారు. ఎఫ్.ఎ.క్యూ. ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో కొనవలసిందిగా ఆదేశాలిచ్చారు. అలా చేయని వారిపై ఎ.పి.రైస్ ప్రొక్యూర్‌మెంట్ ఆర్డర్ (1984) కింద బ్లాక్ లిస్టింగ్ లాంటి చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.

- రాష్ట్రంలో పొగాకు నిల్వలు పేరుకుపోగా, 'పొగాకు క్రాప్ హాలిడే' ప్రకటించి పొగాకు మార్కెట్ సంక్షోభాన్ని నివారించడం జరిగింది.
- మార్కెటింగ్ శాఖ పరిశోధన, అనాలిసిస్ విభాగాలు ప్రతిరోజు 225 మార్కెట్ కేంద్రాల నుంచి ధాన్యం ధరను మానిటరింగ్ చేస్తాయి.

## న్యాణ్యమైన విత్తనాల సరఫరా

వ్యవసాయక రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో రైతుల అవసరాల మేరకు వివిధ రకాల మేలైన విత్తనాలను ఉత్పత్తి చేయడంతో పాటు, ఏ మారుమూల గ్రామానికైనా సకాలంలో ఆ నాణ్యమైన విత్తనాలను సముచితమైన ధరలకు సరఫరా చేయడానికి నెలకొల్పిన సంస్థ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ. వ్యవసాయోత్పత్తి పెంచడానికి దోహదం చేస్తూ హైబ్రీడ్ రకాలను కూడా ఈ సంస్థ వ్యాపింప చేస్తున్నది. ఈ సంస్థ హైబ్రీడ్ ఫౌండేషన్ విత్తనాలను, సర్టిఫైడ్ విత్తనాలను ఉత్పత్తి చేస్తున్నది. వరి, జొన్న, మొక్కజొన్న, సజ్జలు, పత్తి, పొద్దు తిరుగుడు పువ్వు, ఆముదాల రకాలు, కాయ ధాన్యాలు, చమురు గింజలు, నారపీచు పంటలు, కూరగాయల విత్తనాలను దాదాపు అన్ని జిల్లాల్లో ఉత్పత్తి చేస్తున్నది. 7,500 మంది విత్తన ఉత్పత్తి దారుల ద్వారా విత్తనాభివృద్ధి సంస్థ రకరకాల విత్తనాలు ఉత్పత్తి చేస్తున్నది. ఈ విత్తనాలను సంస్థ డీలర్ల ద్వారా, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా, సమగ్ర గిరిజన అభివృద్ధి ఏజెన్సీల ద్వారా, వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారా రైతులకు సరఫరా చేస్తున్నది.



అన్ని జిల్లాల్లో రైతులకు సకాలంలో విత్తనాలు సరఫరా చేయడానికిగాను సంస్థ 730 మంది విత్తన డీలర్లను నియామకం చేసింది. ఇవికాకుండా ఖరీఫ్, రబీ కాలంలో రైతులకు సమయానికి విత్తనాలు అందడానికి వీలుగా మరో 60 నుంచి 70 తాత్కాలిక విత్తన విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 50 శాతం సబ్సిడీ రేట్లకు విత్తనాలను చిన్నసన్నకారు రైతులకు విక్రయిస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ 2,60,000

క్వింటాళ్ళ వివిధ రకాల విత్తనాలను ప్రత్యేక పంటల విత్తనరాయితీ పథకం క్రింద విక్రయించింది. వాటి విలువ 4294 లక్షల రూపాయలు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ నెలకొల్పబడిన తొలి సంవత్సరమగు 1976-77లో కేవలం 31,833 క్వింటాళ్ళు మాత్రమే ఉత్పత్తి చేయగా, 2002-03 సంవత్సరం నాటికి దాని ఉత్పత్తి 4,74,583 క్వింటాళ్లకు అంటే దాదాపు 13 రెట్లు పెరిగింది. 2003-04 నాటికి 5,84,000 క్వింటాళ్ల ఉత్పత్తి చేయాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకున్నది.

## మార్కెటింగ్

వ్యవసాయ ఉత్పత్తుల క్రయ విక్రయాలను క్రమబద్ధీకరించడం మార్కెటింగ్ శాఖ ప్రధాన లక్ష్యం. కొనుగోలుదారులు, విక్రేతలు ముఖాముఖి కలుసుకుని లావాదేవీలు జరపటం కోసం మార్కెట్ యార్డులను నెలకొల్పడం కూడా ఈ శాఖ లక్ష్యం. దళారుల దోపిడీకి గురికాకుండా రైతు ప్రయోజనాలను పరిరక్షించేందుకు గోదాములు, తూనికల సౌకర్యాలను కల్పిస్తోంది. వ్యాపారులు అక్రమ వసూళ్లకు పాల్పడకుండా చెల్లింపుల్లో తగ్గింపులు చేయకుండా సక్రమంగా రైతులకు రావల్సిన మొత్తాలు అందేట్లు మార్కెటింగ్ శాఖ చూస్తోంది.

### వ్యవసాయ మార్కెట్ కమిటీలు

రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వ్యవసాయ మార్కెట్ కమిటీలలో బహిరంగ వేలం లేదా టెండర్ పద్ధతిలో కొనుగోళ్లు జరుగుతున్నాయి. మార్కెట్ కమిటీ సిబ్బంది పర్యవేక్షణలో సరకు తూకం వేస్తున్నారు. దుగ్గిరాల, కేసముద్రం వంటి ఎంపిక చేసిన కొన్ని మార్కెట్ యార్డులలో మాత్రమే నేరుగా కొనుగోళ్ల విధానం అమలులో ఉంది. రైతులకు, వ్యాపారులకు అవసరమైన సౌకర్యాలను కల్పించడం మార్కెట్ కమిటీల బాధ్యత. ఇందుకు అనుగుణంగానే మార్కెట్ యార్డులలో మార్కెట్ కమిటీలు సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఈ సౌకర్యాలు కల్పించినందుకు మార్కెట్ ఫీజును వసూలు చేస్తున్నారు.

### రైతుమిత్ర

మార్కెట్ యార్డులలో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను అందుబాటులోకి తెచ్చారు. లాభాపేక్ష లేకుండా వ్యవసాయ మార్కెట్ కమిటీలు వీటిని విక్రయిస్తున్నాయి. ఈ పథకాన్ని తొలిదశలో 200 వ్యవసాయ మార్కెట్ కమిటీలలో అమలు చేస్తున్నారు. కాలక్రమంలో అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ఈ పథకాన్ని విస్తరించనున్నారు. 2002-03 సంవత్సరానికి ఈ పథకం కోసం 54.10 కోట్ల రూపాయలు కేటాయించారు.





### 'రైతుబంధు' పథకం

గోదాములు ఉన్న మార్కెట్ యార్డులలో రైతుబంధు పథకం అమలులో వుంది. ధరలు తక్కువగా ఉన్నప్పుడు అయిన కాడికి తమ ఉత్పత్తులను రైతులు అమ్ముకోకుండా మంచిధర వచ్చే వరకు వేచి ఉండేట్లు చూడటం ఈ పథకం మౌలిక ఉద్దేశం. 1993-94లో రైతుబంధు పథకం అమలులోకి వచ్చింది. రైతుల ఉత్పత్తిని తనకా పెట్టుకుని రైతుకు 50 వేల రూపాయల చొప్పున లేదా ఉత్పత్తి విలువలో 75 శాతం మొత్తం ఏది తక్కువైతే ఆ మొత్తాన్ని మార్కెట్ కమిటీలు అందిస్తున్నాయి. 2002-2003 సంవత్సరంలో ఈ పథకం కింద 20,414 మంది రైతులకు 73.66 లక్షల రూపాయలను సమకూర్చారు.

- మార్కెట్లో ధర తక్కువగా ఉన్నప్పుడు పంటలు అమ్ముకొని నష్టపోకుండా కొంత కాలం నిల్వఉంచి, ఆశించిన ధర వచ్చినప్పుడు అమ్ముకొని లాభం పొందవచ్చు.
- రైతులు నిల్వ ఉంచిన పంటలకు పూర్తి భద్రతతో పాటు బీమా సౌకర్యం కూడా కల్పిస్తారు. పంటలను మొదటి 90 రోజుల దాకా తీసుకున్న ఋణంపై ఎలాంటి వడ్డీ లేకుండా నిల్వ ఉంచవచ్చు. అప్పటికే సరైన ధర రాకపాతే రైతుల అభ్యర్ధన మేనరు మరో 90 రోజుల దాకా కూడా నిల్వ ఉంచుకునే సౌకర్యం ఉంది.
- కనీస మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేసేందుకు పౌర సరఫరాల శాఖ అదనపు కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుంది.
- రైతు సంక్షేమానికి అహర్నిశలు కృషిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రైతు శ్రమకు తగిన ప్రతిఫలం అందించే విషయానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నది. రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయం.

### మౌలిక వసతులు

**అభివృద్ధి పనులు :** 2002-2003 సంవత్సరంలో వివిధ మార్కెట్ యార్డులలో 50 కోట్ల రూపాయల ఖర్చుతో అభివృద్ధి పనులు చేపట్టారు.

**గ్రామీణ గోదాములు :** రాష్ట్రంలోని వివిధ మార్కెట్ యార్డులలో గ్రామీణ బంధన యోజన కింద 59.48 కోట్ల రూపాయల ఖర్చుతో 307 గ్రామీణ గోదాముల నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ గోదాముల నిల్వ సామర్థ్యం 2,94,200 టన్నులు.

**శీతల గిడ్డంగులు :** ఈ పథకం 1999 జూలై 1వ తేదీ నుంచి 2001 మార్చి వరకు అంటే రెండేళ్లపాటు అమలు చేయడం జరిగింది. యూనిట్‌కు గరిష్టంగా 50 లక్షల రూపాయలు మించకుండా పెట్టుబడి మొత్తంపై 25 శాతం మేరకు సబ్సిడీని ఇవ్వడం జరిగింది. ఈ పథకం కింద 39 శీతల గిడ్డంగులు నిర్మించారు. వీటి నిల్వ సామర్థ్యం 1,79,500 టన్నులు.

**లింకు రోడ్లు :** రైతులు తమ ఉత్పత్తులను మార్కెట్ యార్డులకు తెచ్చేందుకు వీలుగా, 1993 నుంచి గ్రామీణ లింకు రోడ్ల పథకం అమలులో ఉంది. మార్కెట్ కమిటీల వార్షిక ఆదాయంలో 20 శాతం మొత్తాన్ని లింకురోడ్లకు వెచ్చిస్తున్నారు. ఇప్పటివరకు 92.85 కోట్ల రూపాయల ఖర్చుతో 3,975 లింకురోడ్లను నిర్మించారు.

**పత్తిపై టెక్నాలజీ మిషన్ :** పత్తి మార్కెట్ యార్డులను అభివృద్ధి చేసేందుకు టెక్నాలజీ మిషన్ కింద సహాయం అందిస్తున్నారు. 2002-2003లో 12 మార్కెట్ యార్డులలో 38.80 కోట్ల రూపాయలను వెచ్చించారు.

**నీరు-మీరు :** నీటి నిల్వ నిర్మాణాలను చేపట్టేందుకు నీరు-మీరు కార్యక్రమం కింద హైదరాబాద్ మినహా మిగిలిన జిల్లాలకు 88.50 కోట్ల రూపాయలను (2000-01 వరకు) విడుదల చేశారు.

**ఉపకరణాలు :** రైతుల ప్రయోజనం కోసం రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలు, ధాన్యం శుభ్రపరిచే క్లీనర్లు, తేమను కొలిచే మీటర్లు, టార్పాలిన్లు వంటి ఉపకరణాలను అందుబాటులో ఉంచాయి.

## రైతులకు శిక్షణ

ఏయే పంటలు పండించాలి, ఎరువులు, క్రిమి సంహారక మందులు ఎలా ఉపయోగించాలి, ఆహార ధాన్యాల నిల్వలో ఎదురయ్యే సమస్యలు వంటి అంశాలపై రైతులను చైతన్యవంతుల్ని చేసేందుకు అన్ని మార్కెట్ కమిటీలలో రైతుల శిక్షణ తరగతులను నిర్వహించారు. ఇప్పటివరకూ 7.33 లక్షల మంది రైతులకు శిక్షణ ఇచ్చారు.

## ఎలక్ట్రానిక్ తూనికల యంత్రాలు

రాష్ట్రంలోని 50 ప్రధాన మార్కెట్ యార్డులలో ఎలక్ట్రానిక్ తూనికల యంత్రాలను ప్రవేశపెట్టేందుకు మార్కెటింగ్ శాఖ చర్యలు తీసుకుంది. ఈ మేరకు సంబంధిత నిబంధనలను సవరించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

## మార్కెట్ యార్డుల కంప్యూటరీకరణ

మార్కెట్ యార్డులలో కంప్యూటర్ల వినియోగానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. ఇప్పటివరకూ 82 మార్కెట్ యార్డులలో కంప్యూటర్లను ప్రవేశపెట్టారు. మరో 44 యార్డులలో కంప్యూటర్లను ప్రవేశపెడుతున్నారు. మిగిలిన మార్కెట్ యార్డులలో కూడా కంప్యూటర్లు ప్రవేశపెట్టడానికి చర్యలు తీసుకుంటున్నారు.





## ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ (ఐ.వి.ఆర్)

ఈ పద్ధతిలో కంప్యూటరీకరించిన మార్కెట్ యార్డుల ద్వారా సమాచారం సేకరించి టెలిఫోన్ ద్వారా ఎప్పటికప్పుడు రేట్లను తెలియచేస్తారు. ప్రస్తుతం మార్కెటింగ్ శాఖ ప్రధాన కార్యాలయంలో ఈ సదుపాయం అందుబాటులో ఉంది. అన్ని జిల్లా ప్రధాన కేంద్రాలకు ఈ సదుపాయాన్ని విస్తరించే ప్రతిపాదనలు ఉన్నాయి.

## రైతుబజార్లు

కూరగాయల విక్రయంలో దళారుల ప్రమేయం లేకుండా రైతులే నేరుగా వినియోగదారులకు తమ ఉత్పత్తులను అందించే లక్ష్యంతో రైతు బజార్లను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 107 రైతుబజార్లు పనిచేస్తున్నాయి. రైతుబజార్లలో తాత్కాలిక షెడ్లు, ఇతర సౌకర్యాల ఏర్పాటు కోసం మార్కెట్ కమిటీలు 11.13 కోట్ల రూపాయలు ఖర్చు చేశాయి. వివిధ జిల్లాల్లోని 34 కేంద్రాల్లో పక్కా రైతుబజార్ల నిర్మాణానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వీటిలో 33 రైతు బజార్ల నిర్మాణం పూర్తయింది. కోర్టు స్టే కారణంగా ఒక రైతుబజార్ నిర్మాణ పనులు పూర్తికాలేదు. ప్రతివారం రైతుబజార్లకు సగటున 14,756 మంది రైతులు వచ్చి నేరుగా కూరగాయలను విక్రయిస్తున్నారు.

## మార్కెట్ యార్డులో భూసార పరీక్షా కేంద్రాలు

మార్కెట్ యార్డులలో భూసార పరీక్ష కేంద్రాలు ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 6 కోట్ల రూపాయల ఖర్చుతో 56 వ్యవసాయ మార్కెట్ కమిటీలలో ఈ కేంద్రాలను నెలకొల్పనున్నారు.

## సంక్షేమ పథకాలు

రైతులకు బీమా సౌకర్యం కల్పించాలని కూడా మార్కెటింగ్ శాఖ ప్రతిపాదించింది. త్వరలో ప్రభుత్వానికి ఈ మేరకు ప్రతిపాదనలు సమర్పించడం జరుగుతుంది. ప్రతిభ కనపరిచిన పేద రైతుల పిల్లలకు సహాయం అందించే యోచన కూడా ఉండి ఈ ప్రతిపాదన కూడా త్వరలో ప్రభుత్వానికి సమర్పించనున్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలలో రిజిస్టర్ అయిన సన్న, చిన్నకారు రైతులకు బోరు లేదా లిఫ్ట్ ద్వారా నీటిపారుదల సౌకర్యం కల్పించాలని కూడా మార్కెటింగ్ శాఖ యోచిస్తోంది.

## భవిష్యత్ ప్రణాళికలు

ఔషధ మొక్కలు, నాణ్యమైన హైబ్రీడ్ కూరగాయలు వంటి ఉత్పత్తులకు కాంట్రాక్ట్ ఫార్మింగ్ నిర్వహించాలని కూడా మార్కెటింగ్ శాఖ తలపెట్టింది. పండ్లను ఎగుమతి చేసే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు తోడ్పాటు నందించే ఆలోచన కూడా ఉంది. వివిధ జిల్లాల్లోని చేపలు, రొయ్యల రైతులకు మౌలిక సదుపాయాల కల్పనకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగింది.

## ఉద్యానవనాలు

- 1995-96 సంవత్సరంలో 11.00 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న ఉద్యానపంటలు 2002-03 సంవత్సరానికల్లా 14.85 లక్షల విస్తీర్ణానికి చేరురుంది.
- 1995-96లో 15 వేల హెక్టార్ల విసైత్తీర్ణంలో ఉన్న ఆయిల్‌పామ్ తోటలు 2002-03 సంవత్సరానికల్లా 35 వేల హెర్టార్ల విస్తీర్ణంలో సాగుచేసి మన రాష్ట్రం ప్రధమ స్థానంలో నిలిచింది.
- జంట నగరాలు, విశాఖపట్నం ఫరిసర ప్రాంతాలలో ఉద్యానవన శాఖ తక్కువ వ్యయంతో ఫ్లోరికల్చర్ ప్రాజెక్టులను విజయవంతంగా అమలు చేస్తోంది. ఒక్కోటి 500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 41 యూనిట్లు పనిచేస్తున్నాయి. ఈ సంవ్సరం 105 యూనిట్లు చేపట్టబడును.
- కోస్తా జిల్లాల్లో ఆయిల్‌ఫామ్, కొబ్బరి తోటల్లో వనీలా, మిరియం, కోకో వంటి బహుళ పంటల విధానం విజయవంతంగా అమలు చేస్తోంది. ఈ సంవత్సరం 3150 హెక్టార్లలో ప్రోత్సహించడం జరుగుతుంది.
- షామీర్‌పేట, మోడు చింతలపల్లి గ్రామాల్లో గ్రావిటీ డ్రిప్ ఇరిగేషన్ అమలవుతోంది. ఇక్కడ ఎస్.సి., ఎస్.టి., డ్వాక్రా గ్రూపులు కూరగాయలు, ఆకుకూరలు సాగుచేస్తున్నారు.
- హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జె.ఎన్.టి.యు) సహకారంతో బ్యాండ్ స్కేప్ గార్డెనింగ్‌లో పి.జి. డిప్లొమా కోర్సు ప్రారంభించారు.
- ఇటీవలే రెండవ గార్డెనింగ్ స్కూలు ప్రారంభమైంది.
- 2002-2003లో 31,300 హెక్టార్లలో హైబ్రిడ్ కూరగాయల పెంపకం చేపట్టడం జరిగింది. ఈ సంవత్సరం కూడా 30,000 హెక్టార్లలో చేపడతారు.
- 2002-2003లో 1,18,000 హెక్టార్లను పండ్ల తోటల సాగుకిందకు తేవడం జరిగింది.
- 50 వేల ఎకరాలలో మెట్ట భూముల తోటల ప్రాజెక్ట్ అమలవుతోంది.
- హైదరాబాద్‌లో 27 లక్షల రూపాయల వ్యయంతో ఆధునిక పుట్టగొడుగుల ప్రయోగశాల ఏర్పాటైంది.
- హైదరాబాద్, విజయవాడ, చిత్తూరులలో మూడు వ్యవసాయ ఎగుమతి జోన్లు ఏర్పాటయ్యాయి.
- ఈ సంవత్సరము ఒక లక్షా 20 వేల హెక్టార్లయందు పండ్లతోటల పెంపకం ప్రోత్సహించబడును





- తక్కువ ఖర్చుతో కూడిన పాలిహౌజ్‌లయందు (500 చ.మీ యూనిట్) టమోట మరియు బెంగుళూరు మిర్చి మరియు ఆకుకూరలు మొదలైన కూరగాయలు పెంపకం 400 యూనిట్ల యందు ప్రోత్సహింపబడును.
- ఆంధ్రప్రదేశ్ మైక్రోఇరిగేషన్ ప్రెజెక్టు (బిందు సేద్యం) ఉద్యాన పంటలకు 65,000 హెక్టార్లయందు తీసుకొనిరావడం జరుగుతుంది.

## మత్స్యకారుల సంక్షేమం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 974 కిలోమీటర్ల సముద్రతీరం, సుమారు ఎనిమిది లక్షల హెక్టార్ల జలాశయాలు, జీవ నదులు, తటాకాలు ఇత్యాది నీటి వనరులు లక్షన్నర హెక్టార్ల ఉప్పు నీటి వనరులు వుండడం వల్ల పది లక్షల టన్నుల మేరకు చేపలు ఉత్పత్తికి దోహదం చేసేకార్యక్రమాలను చేవట్టాలని మత్స్యశాఖ ప్రతిపాదించింది.



అంతర్దేశియ నీటి వనరులలో సుమారు ఎనిమిది లక్షల టన్నుల మత్స్య సంపద లభ్యం కాగలదనీ, నాలుగు లక్షల టన్నుల సముద్ర చేపలు లభించగలవనీ, ఉప్పు నీటి కయ్యాలలో సుమారు 0.75 లక్ష టన్నుల రొయ్యల ఉత్పత్తి వున్నట్టు అంచనా వేయడం జరిగింది. 2001-02 సంవత్సరంలో సామర్థ్యము మొత్తం 7.13 లక్షల టన్నుల చేపలు లభించాయి. వాటిలో 6.08 లక్షల టన్నులు చేపలు కాగా, 1.05 లక్షల టన్నులు రొయ్యలు ఉన్నాయి. 2002-2003 సంవత్సరంలో లక్షల టన్నుల చేపలు లభించాయి. వాటిలో 7.40 లక్షల టన్నుల చేపలు 1.25 లక్షల లన్నుల రోయ్యలున్నాయి.

ఈ మత్స్య సంపద నికర రాష్ట్ర ఉత్పత్తుల విలువ (ఎస్.డి.పి.)లో 2.47% అంటే 2193.39 కోట్ల రూపాయలు సమకూర్చుతుండగా ప్రత్యక్షంగా జాలర్లు, నిరుపేదలైన మత్స్య రైతాంగం ఆదాయాన్ని పెంచుతూ వారి వికాసానికి సహకరిస్తున్నది. ఇది 2002-03 సంవత్సరంలో 2.86%గా ఉంది. సముద్ర చేపల ఎగుమతిలో సుమారు 40 శాతం దాకా రాష్ట్రం నుంచి ఎగుమతి చేస్తున్న దృష్ట్యా - సుమారు 2400 కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతున్నది. ఈ శాఖ ప్రత్యక్షంగా, పరోక్షంగా 14.05 లక్షల మంది పైచిలుకు గ్రామీణులకు ఉపాధి కల్పిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ ఉప్పునీటి రోయ్యల ఉత్పత్తిలో మరియు మంచినీటి రొయ్యల ఉత్పత్తిలో ప్రధమ స్థానంలో వుంది. అలాగే మంచినీటి చేపల ఉత్పత్తిలో రాష్ట్రం ద్వితీయ స్థానంలో వుంది.

సముద్ర చేపల ఉత్పత్తిలో ఐదవ స్థానంలో వుంది. విలువ ప్రాతిపదికగా - సముద్రపు, అంతర్దేశీయ వనరులలో చేపలు, రొయ్యల ఉత్పత్తిలో రెండో స్థానంలో వుంది.

రాష్ట్రంలో ఇంత మత్స్య సంపద వెలికి తీయడానికి, ఉత్పత్తి చేయడానికి దోహదం చేస్తున్న 3,59,393 మంది జాలర్లు వారి వృత్తికి సంబంధించిన సహకార సంస్థల్లో సభ్యులుగా కొనసాగుతున్నారు. అంతర్దేశీయ నీటి వనరులకు సంబంధించిన మత్స్యకారులు సహకార సంఘాలు 3797లో 2,91,659 మంది సభ్యులుగా వున్నారు. సముద్ర చేపలు పట్టే మత్స్యకారులు సహకార సంఘాలు-266లలో 55,426 మంది సభ్యులుగా వున్నారు. ఉప్పునీటి కయ్యలకు చెందిన మత్స్యకారులు 17 సహకార సంఘాల్లో 1,067 మంది సభ్యులుగా వున్నారు. ఇవికాకుండా మత్స్యకారుల మహిళల 132 సహకార సొసైటీలలో - 8,448 మంది సభ్యులుగా నమోదయ్యారు. జిల్లా మత్స్యకారుల సహకార సొసైటీలు ఇరవై రెండింట్లో -2,793 మంది సభ్యులుగా వున్నారు.

తీరంలోని 508 గ్రామాలలో సముద్ర చేపలు పట్టి ఆర్థిక అంధకారంలో జీవించే 5.5 లక్షలమంది మత్స్యకారుల సామాజిక - ఆర్థిక వికాసానికి వీలుగా "వెలుగు" ప్రాజెక్టులో ప్రభుత్వం చేర్చింది. దాదాపు వీరంతా దారిద్ర్యరేఖకు దిగువనవున్న నిరుపేద మత్స్యకారులు. వీరికి చేపలు పట్టే పడవలు, చేపలు ఎండబెట్టే ప్లాట్ ఫామ్‌లు అందచేయడానికి ప్రతిపాదించారు. చేపలు పట్టే సంప్రదాయ పడవలకు మోటార్లు బిగించే పథకం కూడా అమలు చేస్తున్నారు.

ఐస్ డబ్బాల్లలో చేపలు వుంచి, చేపల డ్రైయింగ్ రాక్‌ల ఉపయోగించడం ద్వారా పరిశుభ్రత పాటిస్తే వినిమయదారులను ఇతోధికంగా ఆకర్షించి చేపల అమ్మకాలు పెంచే అవకాశం వుంది. ఫుడ్ ప్రాసెసింగ్, వాల్యూ ఆడెడ్ ఉత్పత్తుల వల్ల వినిమయదారులు పెరగడమే కాకుండా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖ ఈ పథకాలకు సబ్సిడీలు ఇస్తున్నది.

సముద్రంపై చేపలు పట్టే మత్స్యకారులు నెలకు 50 రూపాయల చొప్పున తొమ్మిది మాసాల పాటు ఎవ్వరైతే పొదుపు చేస్తారో, దేశీయ జలవనరుల్లో చేపలు పట్టే జాలర్లు నెలకు 45 రూపాయల చొప్పున ఎనిమిది మాసాల పాటు ఎవరైతే పొదుపు చేస్తారో - వారికి చేపలు పట్టడానికి వీలులేని సీజన్‌లో మ్యాచింగ్ గ్రాంటును అందజేయడం జరుగుతున్నది.

చేపల చెరువుల రైతులను విద్యావంతులుగా తీర్చిదిద్దడం వల్ల చేపల ఉత్పత్తి, వాటి పరిరక్షణ, తాజా రకాల పెంపకం సాధ్యమవుతుందని భావించవచ్చు.

సమస్యల తీరంలో కన్నీటి కెరటాల పాలవుతున్న మత్స్యకారులను ఆదుకోవడానికి - గృహనిర్మాణం, ఇస్ బాక్స్‌ల సరఫరా, చేపల రేవులో పడవులు నిలిపే కేంద్రాల నిర్మాణం తదితరలకు కేంద్ర పథకాలు అమలులో వుండగా మత్స్యకారుల అవసరాలకు కావలసిన హెచ్.ఎస్.డి. ఆయిల్‌పై అమ్మకపు పన్ను మినహాయింపు చేయడం, మహిళా మత్స్యకారులకు ఆర్థిక సహాయం





చెయ్యడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వారిని ఆదుకుంటున్నది. ఇంకా 12 షోర్ స్టేషన్లు, 745 వి.హెచ్.ఎఫ్ సెట్లు సరఫరా, సహాయక పడవల నిర్వహించడం, జాలర్లకు శిక్షణ ఏర్పాట్లు తదితర అనేక పథకాలపై 2003-04 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక క్రింద రాష్ట్రవాటాగా రూ.178.36 లక్షలు, కేంద్రవాటాగా రూ.759.02 లక్షలు సమకూర్చింది.

అంతర్దేశీయ నీటి వనరుల్లో ఉత్పత్తి చేసే చేపల మార్కెట్ చేసే చిల్లర దుకాణాలు ఏర్పాటు చేయడం, వండుకోవడానికి సిద్ధం చేసే ప్రాసెస్ చేసిన చేపలు వినిమయదారులకు అందుబాటు, అంగళ్లు, కట్‌లేట్ తదితర ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల ఏర్పాటు వల్ల - ఒక వంక చేపల వినియోగం పెరగడంతో పాటుగా, ఆక్వా రైతులకు ఉపాధి అవకాశాలు బాగా పెరుగుతాయి.

## పశు సంవర్ధక కార్యక్రమాలు

గ్రామీణుల ఆర్థిక స్థాయికి పశుసంపద ఒక ప్రధాన సూచిక. అందుచేత గ్రామీణ నిరుపేద రైతాంగం తాలూకు పశు సంపద ఆరోగ్య రక్షణకు దోహదం చేస్తూ పశుసంవర్ధక శాఖ జన్మభూమి కార్యక్రమాల పురస్కరించుకుని ఉచితంగా పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నది. గ్రామాలలో కోళ్లకు టీకాలు వేయడంలో డ్వాక్రా మహిళలకు శిక్షణ కూడా ఇస్తున్నారు. నాల్గవ విడత జన్మభూమి నుంచి ఇంతవరకు 5,68,659 పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం ద్వారా 28.66 కోట్ల ప్రాణులకు చికిత్స జరిగింది. జన్మభూమి కార్యక్రమాల సందర్భంగా ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి కోళ్లకు టీకాలు, గొఱ్ఱెలకు నట్టల మందు వేయడానికి 51.05 కోట్ల రూపాయలు ఖర్చయింది. కేవలం 17వ, 18వ విడత జన్మభూమి కార్యక్రమాల



సందర్భంగా 861.565 లక్షల రూపాయల ఖర్చుతో 66,811 ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. కోళ్లకు టీకాలు వేయడంలో 36,633 మంది డ్వాక్రా మహిళలకు శిక్షణ ఇవ్వడమైనది 2.76 కోట్ల కేసులకు చికిత్స చేసే అవకాశం కలిగింది. 3.05 కోట్ల గొఱ్ఱెలకు నట్టల మందు వేశారు.

పశువులకు ముఖ్యంగా గేదెలలోని పునరుత్పత్తికి సంబంధించిన చికిత్సల కారణంగా ఆయా రైతుకు -500 నుంచి వెయ్యి రూపాయల మేరకు ప్రతి జంతువుపై లాభం సమకూరింది.

గొఱ్ఱెలకు నట్టల మందు వేయడం వల్ల ఒక్కొక్క గొఱ్ఱె 1.32 నుంచి 1.36 కిలోల బరువు పెరిగింది. అంటే ఒక్కో గొఱ్ఱెపై అదనంగా 72.30 రూపాయలు పెరిగిందన్నమాట. ప్రభుత్వం ఈ కార్యక్రమంపై 13.46 కోట్ల రూపాయలు ఖర్చు చేయగా, గొఱ్ఱెల పెంపకం దార్లకు 369.30 కోట్ల రూపాయలు అదనంగా ప్రాప్తించింది.

అలాగే పశువులకు కోళ్లకు టీకాలు వేయడం వల్ల వాటి మరణ రేటు తగ్గింది ఉత్పాదక శక్తి పెరిగింది. ఈ కారణంగా పశువులపై 410.12 కోట్ల రూపాయలు, కోళ్లపై 162.62 కోట్ల రూపాయలు మేరకు రైతులకు ప్రయోజనం చేకూరింది.

వచ్చే జులై ఒకటో తేదీ నుంచి నిర్వహించే పందొమ్మిదో విడత జన్మభూమిలో కూడా ఉచితంగా పశువుల ఆరోగ్య శిబిరాలు, గొఱ్ఱెలకు నట్టలమందు వేసే కార్యక్రమం, కోళ్లకు టీకాలు వేయడంలో డ్వాక్రా మహిళలకు శిక్షణ ఇచ్చే కార్యక్రమం కొనసాగించడానికి పశు సంవర్ధక శాఖ ప్రతిపాదించింది. చిన్న, మధ్యతరహా రైతులకు పశుగ్రాసం విత్తనాలు 75 శాతం సబ్సిడీపై సరఫరా చేయ సంకల్పించారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో పశుగ్రాసం ఉత్పత్తి చేయవలసిందిగా ప్రచార కార్యక్రమం నిర్వహించే ఏర్పాట్లు చేపట్టనున్నది. తీవ్ర దుర్భిక్ష పరిస్థితిలోను పశువులకు గ్రాసం, త్రాగునీటితో పాటు ఆరోగ్య సంరక్షణకు పెద్దఎత్తున పశువుల శిబిరాలు నిర్వహించడానికి పశుసంవర్ధక శాఖ ప్రతిపాదించింది.

## పాడి పరిశ్రమాభివృద్ధి

ఒకప్పుడు రాష్ట్రంలో బడా భూస్వాముల చేతిలో వున్న పాడిపరిశ్రమ ఇవాళ సహకార సమాఖ్య కారణంగా చిన్న, మధ్యతరహా రైతులు, వ్యవసాయ కూలీలు, ఇతర బలహీన వర్గాల పాలిటి కామధేనువైంది. పాలిచ్చే జంతువుల పెంచడం - ఒక్క రైతులు, బలహీన వర్గాలకు ఆదాయ హేతువైంది. పంటలు పండని తరుణంలోను పాడిపరిశ్రమ గ్రామీణ నిరుపేద రైతుల ఆదాయం పెంచే ఆధారభూతమైన భారీ వృత్తిగా రూపొందింది. నికర రాష్ట్ర ఉత్పత్తుల విలువలో (జిఎస్‌డిపి) పాడిపరిశ్రమ వంతు 2003-04 సంవత్సరంలో 3.77 శాతం వుంది. విజన్ 2020లో గుర్తించిన పందొమ్మిది గ్రోత్ ఇంజన్లలో పాడిపరిశ్రమ ఒకటి.

రాష్ట్రంలోని గ్రామీణ ప్రజానీకంలో 80 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి వున్నారు. పశుసంపదలో మగ జంతువులు వ్యవసాయానికి, ఆడ జంతువులు పాడికి పనికి వస్తున్నాయి. గ్రామీణ మహిళలు పాడిపరిశ్రమలో ఎక్కువగా నిమగ్నమయ్యారు. వారు ఆయా గ్రామాలలో పాలు-పెరుగు, వెన్న-నెయ్యి అమ్మకాలు చేయడంతో పాటు, మిగులు పాడిని సమీపంలోని పట్టణాలు, నగరాలకు కూడా సరఫరా చేస్తున్నారు.





నలభై మూడేండ్ల క్రితం యూనిసెఫ్ సహకారంతో సమగ్ర పాల ప్రాజెక్టుగా వ్యవస్థీకృతమైన పాడిపరిశ్రమ కాలక్రమంలో ఎప్పటికప్పుడు సామాజిక అవసరాలను తీర్చుతూ పెంపొందుతూ ఇవాళ్ల సహకార సమాఖ్య అయి రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలన్నింటికీ విస్తరించింది. పాడిపరిశ్రమను నమ్ముకున్న చిన్నతరహా రైతులు, బలహీన వర్గాల రొట్టె విరిగి నేతిలో పడింది. 2003-04 సంవత్సరంలో 43.26 కోట్ల లీటర్లు అంటే 5 శాతం అధికంగా పాలసేకరణ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనివల్ల ఎంతమంది నిరుపేద రైతులు, పాడిపరిశ్రమలో నిమగ్నమైన మహిళలు ఆర్థికంగా పురోగమించారో వేరుగా చెప్పనవసరం లేదు.

అలాగే 2002-03 సంవత్సరంలో 34.29 కోట్ల లీటర్ల పాలు విక్రయించగా, 2003-04 సంవత్సరంలో 35.14 కోట్ల లీటర్లు - అంటే 2.5 శాతం అధికంగా విక్రయించడానికి సమాఖ్య ప్రతిపాదించింది.



పాడిపరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య పరిధిలోకి మరింత ఎక్కువమంది నిరుపేద రైతులను, మహిళలను తేవడానికి తద్వారా పాల సేకరణ ఇబ్బడిముబ్బడిగా పెరగడానికి దోహదం చేసే అనేక పథకాలను అమలు చేస్తున్నది. వాటిలో ముఖ్యమైంది - మహిళా పాడి ప్రాజెక్టు. కేంద్ర ప్రభుత్వ శిక్షణ - ఉపాధి కార్యక్రమం క్రింద ఈ ప్రాజెక్టు నిర్వహిస్తున్నారు. 580 మహిళా పాడి సహకార సభ్యులతో ఏర్పడిన ఎన్.జి.ఓ. ద్వారా పాడిపరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య ఈ ప్రాజెక్టు అమలు చేస్తుంది.

అలాగే సమగ్ర పాడి అభివృద్ధి ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వ సౌజన్యంతో - 934.28 లక్షల రూపాయల వ్యయంతో ఆపరేషన్ ఫ్లడ్ అమలు కాని ఆరు జిల్లాలలో - ఆదిలాబాద్, అనంతపూర్, మహబూబ్‌నగర్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లాలలో 2000-01 నుంచి 2002-03 దాకా మూడేండ్ల పాటు అమలు చేస్తున్నారు. దీనివల్ల కొత్తగా 438 జిల్లా సహకార సంఘాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రస్తుతమున్న 457 జిల్లా సహకార సంఘాల పటిష్టం చేయ సంకల్పించారు. వీటివల్ల 19295 మంది రైతులు సహకార సంఘాలలో సభ్యులు కాగలరనీ, 75,000 లీటర్ల పాలు సేకరించాలని ప్రతిపాదించారు. వెనుకబడిన తెలంగాణా జిల్లాలన్నింటిలో, అనంతపూర్ జిల్లాలలో 22 బృహత్ పాలశీతల యూనిట్లను ఏర్పాటు చేశారు. దీనివల్ల ప్రస్తుతం 38.89 లక్షల లీటర్ల పాలు సేకరించడం జరిగింది. అంతేకాదు - ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 45 లక్షల లీటర్ల పాలు సేకరించే అవకాశం ఏర్పడుతుంది.

## సహకార రంగం

గ్రామీణ ప్రాంతాలలోని రైతులకు ఊరట కల్పించేందుకు సహకార పరపతి సంఘాలకు రాయితీలు ఇవ్వటం జరుగుతోంది. బకాయిలు పూర్తిగా చెల్లించిన వారికి 5% మేరకు వడ్డీని మాఫీ చేయడం జరిగింది. ఈ పథకం క్రింద రూ.1189.52 కోట్లు మేరా 15 లక్షల మంది రైతులకు సహాయం చేయటంజరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రామీణ వ్యవసాయ రుణ సహాయ పథకాన్ని సహకార పరపతి సంఘాల సభ్యులకు అమలు చేస్తున్నారు.

స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణ వసూళ్లలో అంతకు క్రితం ఏడాదితో పోలిస్తే 2001-2002లో 2.83 శాతం మెరుగుదల ఉంది.

ఆప్కాబ్ జారీచేసిన మార్గదర్శక సూత్రాల పరిధిలో రుణ వసూళ్లకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించవలసిందని రాష్ట్రంలోని అన్ని డి.సి.సి.బి.లకు సహకార శాఖ సలహా ఇచ్చింది. రుణ వసూలు ప్రక్రియను ఏడాది పొడవునా కొనసాగిస్తున్నారు. క్షేత్ర సిబ్బందికి లక్ష్యాలు నిర్దేశించి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించవలసిందిగా డి.సి.సి.బి.ల జనరల్ మేనేజర్లను ఆదేశించడం జరిగింది.

రుణాల వసూలుకు ఆప్కాబ్ నోడల్ పద్ధతిని ప్రవేశపెట్టింది. ఆప్కాబ్‌లోని సీనియర్ అధికారులు డి.సి.సి.బి.లకు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తూ రుణాల వసూలు కార్యక్రమాల్లో సహకరిస్తున్నారు.

## సాగునీటి సౌకర్యాలు

రాష్ట్రంలో 70 శాతం మంది ప్రజలు ఆధారపడిన వ్యవసాయరంగం యొక్క ప్రగతి సాగునీటి వనరుల లభ్యత ననుసరించి ఉంటుంది. మన రాష్ట్రం గోదావరి, కృష్ణ నదులతో పాటు అనేక ఉపనదులు, కాల్వలు, చెరువులు వున్నాయి.

వ్యవసాయంలో, సాగునీటి రంగంలో ప్రపంచ వ్యాప్తంగా అమలు జరుగుతున్న ఆధునిక పద్ధతుల్ని, విధానాల్ని అవలంబించకపోవడం వల్ల సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయి. గత ఏనిమిదేళ్ళుగా ప్రభుత్వం సాగునీటి రంగంలో అధిక నిధుల్ని కేటాయించడమే కాక ఆధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించి మంచి ఫలితాలను సాధిస్తోంది. ఈ నేపథ్యంలో 2001-02 సంవత్సరంలో ప్రణాళికా బడ్జెటులో 16.7 శాతం, 2002-03లో 18.5 శాతం మరియు 2003-04లో 20.5 శాతం నిధులు కేటాయింపు పెంచి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే దిశగా కృషి జరుగుచున్నది.





1994-2003 మధ్యకాలంలో 10 లక్షల ఎకరాల నూతన ఆయకట్టు, 18 లక్షల ఎకరాల గ్యాప్ ఆయకట్టు స్థిరీకరణ సాధించటం ద్వారా సాగునీటి రంగంలో చరిత్ర సృష్టించటమైనది. మన రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన భూమి 392.7 లక్షల ఎకరాలు. దానిలో 296 లక్షల ఎకరాలు సాగవుతున్నది. అందులో వివిధ నీటి వనరుల క్రింద సాగయ్యే విస్తీర్ణం 133.64 లక్షల ఎకరాలు మాత్రమే. గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార వంటివే కాక అనేక చిన్న నదుల నుండి మన రాష్ట్ర వాటాగా 2764 టి.ఎం.సి.ల నీరు లభిస్తుంది. అందులో మనం ఇంతవరకు వినియోగించుకుంటున్నది 1804 టి.ఎం.సి.లు మాత్రమే. ఇంకా 960 టి.ఎం.సి.ల నీటి వినియోగానికి అవకాశం ఉంది. ఇందులో 292 టి.ఎం.సి.ల వినియోగానికి ప్రాజెక్టులు నిర్మాణంలో వున్నాయి.

2005 సంవత్సరం నాటికి 15 లక్షల ఎకరాలకు క్రొత్తగా సాగునీటి సదుపాయం కల్పించే విధంగా శ్రీశైలం కుడి బ్రాంచి కాలువ, శ్రీరాంసాగర్ 1వ దశ, 2వ దశ, తెలుగుగంగ ప్రాజెక్టు, ఎలిమినేటి మాధవరెడ్డి కాలువ, ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు, సోమశిల, వంశధార 2వ దశ, ఎస్.ఆర్ఎస్‌పి నుండి వరద ప్రవాహ కాలువ ప్రాజెక్టులకు నిర్మాణం, కొనసాగుతున్న 18 మధ్యతరహా ప్రాజెక్టులు, 85 చిన్నతరహా ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తిచేయడం కోసం ప్రపంచ బ్యాంకు, జె.బి.ఐ.సి., ఎ.ఐ.బి.పి., నాబార్డు మరియు ఇరిగేషన్ బాండ్ల ద్వారా ఆర్థిక వనరులను సమకూర్చుకొని ముమ్మరంగా పనులు కొనసాగుతున్నాయి.. వెలిగొండ, గాలేరు-నగరి, హంద్రి-నీవా, నెట్టెంపాడు మొదలగు ప్రాజెక్టు పనులు త్వరితంగా జరుగుచున్నాయి. నదీ జలాలలో మన వాటాను పూర్తిగా వినియోగించుకునే ప్రయత్నంలో ఇచ్చంపల్లి, పోలవరం, ఎల్లంపల్లి, లెండి పెన్‌గంగ, జంఝావతి మున్నగు ప్రాజెక్టులకు సంబంధించి అంత్రరాష్ట్ర ఒప్పందాల కోసం, కేంద్ర అనుమతికై ముమ్మర ప్రయత్నం కొనసాగుచున్నది.

1994-2003 సంవత్సరాలలో రికార్డు స్థాయిలో రూ.8865 కోట్లు ఖర్చుతో 10.697 లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు అందించడమయింది. భారీ, మధ్యతరహా, చిన్నతరహా సాగునీటి రంగాలలో 2003-04 సంవత్సరంలో 4.84 లక్షల ఎకరాల ఆయకట్టు సాధించటానికి ప్రయత్నం జరుగుచున్నది.

రాష్ట్రంలో నీటిపారుదల వనరులకు, ముఖ్యంగా ఆనకట్టలకు ముందు జాగ్రత్తతో (డ్యామ్‌లను) సంరక్షణ చర్యలు చేపట్టడం కోసం అంతర్జాతీయ స్థాయి నిపుణుల బృందాలతో సమీక్షలు నిర్వహించి ప్రతిపాదనలు రూపొందించడం జరిగింది.

| | | |
|---|---|---|
| శ్రీశైలం డ్యామ్‌కు | ... | 45 కోట్ల రూపాయలు |
| ప్రకాశం బ్యారేజికి | ... | 15 కోట్ల రూపాయలు |
| పెన్న-అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ డ్యామ్ | ... | 06 కోట్ల రూపాయలు |

సింగూరు ప్రాజెక్టు .... 12 కోట్ల రూపాయలు

నాగార్జున సాగర్ డ్యామ్ .... 03 కోట్ల రూపాయలు

డ్యాంలను పరిరక్షించుకుంటూనే వరదల వంటి వాటి నుంచి ప్రజలకు రక్షణ కల్పించడం కోసం 165.49 కోట్ల రూపాయల వ్యయంతో వరద కాల్వల నిర్మాణం, పునరుద్ధరణ, కాల్వల త్రవ్వకం, వరద కట్టలపై రోడ్ల నిర్మాణంతో గ్రామాల అనుసంధానం వంటి బృహత్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

## కె.సి. కెనాల్ ఆధునికీకరణ

జపాన్ బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ ఆపరేషన్ (జె.బి.ఐ.సి) పథకం ద్వారా, అనావృష్టి ప్రాంతాలైన కర్నూలు, కడప జిల్లాలకు నీరందించే కె.సి. కెనాల్ ఆధునికీకరణ ప్రాజెక్టును రూ.1033.70 కోట్లు అంచనాతో రూపొందించి రూ.555 కోట్లు జె.బి.ఐ.సి. సహాయంతో పనులు చేపట్టబడ్డాయి. 2003 మార్చి నాటికి 403.44 కోట్లు ఖర్చు కాగా, మిగిలిన పనులను చేయడానికి 2003-04 సంవత్సరం బడ్జెట్‌లో రూ.216.56 కోట్లు కేటాయించింది.

## శ్రీరాంసాగర్ ప్రాజెక్టు-1వ దశ

2 దశలుగా నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టు 1వ దశ క్రింద కాకతీయ కాలువ 284 కి.మీ., సరస్వతీ కాలువ 47 కి.మీ., లక్ష్మీ కాలువ 35 కి.మీ., నిర్మాణంతో 9,68,632 ఎకరాలకు సాగునీరందించడానికి ఉద్దేశించబడింది. మొత్తం అంచనా రూ.2562.74 కోట్లు.

ఎ.పి.3 పథకం క్రింద 2003 మార్చి వరకు రూ.930.20 కోట్లు ఖర్చుచేసి 5,17,000 ఎకరాలను స్థిరీకరించడానికి పనులు కొనసాగుతున్నాయి.

## శ్రీశైలం కుడిగట్టు కాలువ

కర్నూలు జిల్లా నంద్యాల, బనగానపల్లి, కోయిలకుంట్ల ప్రాంతాలు కడప జిల్లా జమ్మలమడుగు వంటి అనావృష్టి ప్రాంతాలలో 1,90,000 ఎకరాలకు సాగునీరు అందించటానికి పథకం ఉద్దేశించబడింది. ఎ.పి.-2 క్రింద ప్రపంచ బ్యాంకు సహాయం చేసినా జూన్ 1994 గడువు ముగిసేనాటికి అప్పటి ప్రభుత్వం రూ.350 కోట్లు వినియోగించుకోలేక పోయింది. అప్పటికి 37 శాతం నులు మాత్రమే పూర్తయింది. ఈ ప్రభుత్వ కాలంలో తిరిగి ఎ.పి.-3 క్రింద ఋణ సహాయంతో పనులు చేపట్టడమైనది. అంచనా మొత్తం రూ.932.20 కోట్లు కాగా మార్చి 2003 రూ.745.86 కోట్లు ఖర్చు చేయడమైనది. 2003-04లో 139.18 కోట్లు కేటాయించి 60 వేల ఎకరాలకు నీరందించడానికి పనులు ముమ్మరంగా జరుగుచున్నవి.





## నాబార్డు సహాయ పనులు

ఆర్.ఐ.డి.ఎఫ్-1 నుండి ఆర్.ఐ.డి.ఎఫ్-7 వరకు 9,74,110 ఎకరాల కొత్త ఆయకట్టు ఏర్పరచడానికి (17 భారీ, 36 మధ్యతరహా, 202 చిన్నతరహా, 136 ఎత్తిపోతల) రూ.1471 కోట్లుతో మొత్త 391 పథకాలను మంజూరు చేయడమైనది. అందులో ఇప్పటివరకు 10 భారీ, 28 మధ్యతరహా, 117 చిన్నతరహా, 67 ఎత్తిపోతల పథకాలను పూర్తి చేయడం వల్ల 5,60,535 ఎకరాలకు సాగునీరు లభిస్తున్నది. అందుకు డిసెంబరు 2002 వరకు రూ.1109 కోట్లు ఖర్చు చేయబడింది. 169 పథకాలను 2003-04లో పూర్తి చేసే ప్రయత్నం జరుగుచున్నవి.

## ఎత్తిపోతల పథకాలు

రూ.232 కోట్ల అంచనాలతో, 1,93,800 ఎకరాలకు సాగునీరందించగల 136 పథకాలను మంజూరు చేయడమైనది. అందులో ఇప్పటికే 67 పథకాలు పూర్తయి 98,347 ఎకరాలకు నీరందుతున్నది. 2003-04లో ఇంకా 48 పనులు పూర్తయ్యే విధంగా పనులు జరుగుచున్నవి.

## ఎక్సలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్ ప్రోగ్రాం (ఎ.ఐ.బి.పి.) శ్రీరాంసాగర్ 1వ దశ

ఎ.పి. -3 పథకంతో బాటు, ఎ.ఐ.బి.పి. క్రింద కూడా శ్రీరాంసాగర్ 1వ దశ పనులు జరుగుచున్నవి. ఈ పథకంలో వరంగల్లు, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలలో 3,02,850 ఎకరాలు నీటి సాగులోకి తేవటానికి రూ.527 కోట్లు అంచనాతో పనులు జరుగుచున్నాయి. 2003 మార్చి వరకు రూ.399.30 కోట్లు ఖర్చు చేసి 1,95,216 ఎకరాలకు సాగునీటి సామర్థ్యం కల్పించటమైనది. 2003-04 లో 50 వేల ఎకరాలు సాగులోకి తేవడానికి రూ.60.21 కోట్లు కేటాయించడమైనది.

## ప్రియదర్శిని జూరాల

వెనుకబడిన ప్రాంతమైన మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణానదిపై రూ.768.75 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టు నిర్మాణం పనులు పంపిణీ వ్యవస్థ పనులు జరుగుచున్నవి. రూ.38.57 కోట్ల వ్యయంతో మిగులు పనులు చేపట్టడమైనది. మార్చి 2003కు రూ.206.56 కోట్లు ఖర్చయినది. జూన్ 2004 నాటికి పూర్తి స్థాయి ఆయకట్టును పూర్తి చేసి 1,02,000 ఎకరాలు పనులు జరుగుచున్నాయి. దీని కోసం 2003-04లో రూ.70.29 కోట్లు కేటాయించడమైనది.

## సోమశిల ప్రాజెక్టు

నెల్లూరు జిల్లా సోమశిల గ్రామం వద్ద పెన్నా నదిపై నిర్మించిన ఈ ప్రాజెక్టుకు 1973లో ప్రణాళికా సంఘం అనుమతి ఇచ్చింది. వివిధ చెరువులను అనుసంధానం చేసి మొత్తం 4,14,000

ఎకరాలకు నీరందించగల ఈ ప్రాజెక్టు తాజా అంచనా రూ.467 కోట్లు. భూసేకరణ పనులు జరుగుచున్నవి. మార్చి 2003 వరకు మొత్తం 403.35 కోట్లు ఖర్చు చేయడమైనది. 41 వేల ఎకరాలకు సాగునీటి సామర్థ్యం కల్పిస్తూ 78 టి.ఎం.సి.ల నీటి నిల్వ కార్యక్రమాన్ని రూపొందించడమైనది. 2003-04కు రూ.66.73 కోట్లు కేటాయించడమైనది.

## రామతీర్థం బ్యాలెన్సింగు రిజర్వాయరు

1.51 టి.ఎం.సి. నీటి నిల్వ సామర్థ్యంతో సాగర్ కుడి కాలువ యొక్క ఒంగోలు బ్రాంచి కాలువ చిట్టచివరి భూములకు నీరందించడానికి ఉద్దేశించిన ఈ పథకానికి రూ.26.5 కోట్లు ఖర్చు కాగలదని అంచనా. డ్రిల్లింగ్ తదితర పనుల నిమిత్తం రూ.14.05 లక్షల పరిపాలన మంజూరి ఇవ్వడమైనది. త్వరలో పనులు చేపట్టబడగలవు.

## అన్నమయ్య - చెయ్యేరు ప్రాజెక్టు

కడప జిల్లా తీవ్ర అనావృష్టి ప్రాంతమైన రాజంపేట, పుల్లంపేట మండలాల 18 గ్రామాలలో ఖరీఫ్‌లో 13 వేల ఎకరాలు, రబీలో 6500 ఎకరాలు ఆరుతడి పంటలకు 3000 ఎకరాల మాగాణి ఆయకట్టు స్థిరీకరణకు అన్నమయ్య ప్రాజెక్టు ఉద్దేశించబడింది. 1997లో 9.15 కోట్ల అంచనాలతో ప్రారంభించినారు. ఎ.ఐ.బిపి. క్రింద రూ.60.45 తాజా అంచనాలతో పనులు పూర్తి చేయటానికి సంకల్పించడమైనది. 2002 ఖరీఫ్ సీజనులో 4000 ఎకరాలకు నీరందించబడినది. 2003-04కు గాను రూ.3 కోట్లు కేటాయించి పనులు పూర్తి చేయగల విధంగా అమలు జరుగుచున్నవి.

## గుండ్లవాగు ప్రాజెక్టు

2600 ఎకరాలకు నీరందించే ఈ ప్రాజెక్టులో రూ.14.75 కోట్లు వ్యయం కాగల మిగులు పనులు పూర్తిచేయడం కోసం ఎ.ఐ.బి.పి. క్రింద కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మార్చి 2003కు రూ.2.95 కోట్లు ఖర్చయింది. 2003-04కు రూ.7.00 కోట్లు కేటాయించడమైనది.

## మద్దువలస ప్రాజెక్టు

స్వర్ణముఖి నదిపై శ్రీకాకుళం జిల్లాలోని గ్రామాలలో 24,700 ఎకరాలకు సాగునీరందించడానికి ఈ పథకం ఉద్దేశించబడినది. తాజా అంచనాల ప్రకారం రూ.115.23 కోట్లు. 2003-04లో మొత్తం 24,700 ఎకరాలకు నీరందించే విధంగా కార్యక్రమం అమలులో ఉంది. మార్చి 2003కు రూ.105.44 కోట్లు ఖర్చయింది. 2003-04కు రూ.13.74 కోట్లు కేటాయించడమయింది.





## ఎర్రకాలువ రిజర్వాయరు

పశ్చిమ గోదావరి జిల్లా మెట్ట ప్రాంతంలో 24,700 ఎకరాలకు నీరందించగల ఈ ప్రాజెక్టు 1977-78లో ఆరంభించడమైంది. మిగిలి ఉన్న పనుల నిమిత్తం తాజా అంచనాలు రూ.81.20 కోట్లు కాగా మార్చి 2003కు రూ.44.25 కోట్లు ఖర్చయింది. జనవరి 2003కు మరొక రూ.5.33 కోట్లు ఖర్చు చేయడమైనది. 2003-04 ఖరీఫ్‌కు 10 వేల ఎకరాలకు సాగునీరు అందించబడగలరు. 2003-04కు రూ.20.00 కోట్లు కేటాయించడమైనది.

## కనుపూరు కాలువ

నెల్లూరు జిల్లాలో పెన్నానదిపై ఆనకట్టతో ప్రారంభమైన కాలువ 88 చెరువుల క్రింద గల 18865 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడానికి ఉద్దేశించబడినది. సోమశిల ప్రాజెక్టు నుండి నీటి సరఫరా జరుగుచున్నది. 17,478 ఎకరాలు 74 చెరువుల క్రింద స్థిరీకరించడమైనది. 2003-04లో రూ.9 కోట్లు కేటాయించడమైనది.

## గోదావరి జలాల వినియోగ సంస్థ

తెలంగాణాలోని 7 వెనుకబడిన జిల్లాలు, ఉత్తరకోస్తా ఆంధ్ర ప్రాంతానికి చెందిన 3 జిల్లాల అభివృద్ధికి గోదావరి నదీ జలాలను పూర్తి స్థాయిలో వినియోగించడం కోసం గోదావరి వాటర్ యుటిలైజేషన్ అథారిటీని ఏర్పాటు చేయడం జరిగింది. గోదావరి నదీ జలాలలో మన రాష్ట్రానికి

| | | |
|---|---|---|
| లభించే వాటా | ... | 1480 టి.ఎం.సి.లు |
| ఇప్పటికే వినియోగిస్తున్నది | ... | 745 టి.యం.సి.లు |
| నిర్మాణంలో వున్న ప్రాజెక్టులు | ... | 115 టి.యం.సి.లు |
| కొత్త ప్రాజెక్టుల నిర్మాణానికి ఇంకా లభించే జలాలు | ... | 620 టి.యం.సి.లు |

## గోదావరి నదిపై దేవాదుల వద్ద ఎత్తిపోతల పథకం

కరీంనగర్, వరంగల్, నల్గొండ, మెదక్ జిల్లాలో 5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించగల ఈ పథకం సర్వే పనుల కోసం రూ.4.50 కోట్లు పరిపాలనా ఆమోదం ఇవ్వడమైనది. సాంకేతిక నివేదిక కోసం మెస్సర్స్ వ్యాప్కాన్ సంస్థకు అప్పగించడమైనది. 2003-04కు రూ.50 కోట్లు కేటాయించబడినది.

## దుమ్ముగూడెం బహుళార్థ సాధక ప్రాజెక్టు

ఖమ్మం జిల్లాలో 91,108 ఎకరాలకు నీరందించటంతో బాటు, 352 వాగావాట్ల విద్యుదుత్పత్తికి ఉద్దేశించిన ఈ పథకం ప్రాథమిక దశలో వుంది. 2003-04కు రూ.3 కోట్లు కేటాయించడమైనది.

## ఎల్లంపల్లి బ్యారేజి

కరీంనగర్ జిల్లాలో నిర్మాణం కానున్న ఈ ప్రాజెక్టు సర్వేలు పూర్తయివి. సాంకేతిక నివేదిక పురోగతిలో ఉన్నాయి. 2003-04లో రూ.10 కోట్లు కేటాయించడమైనది.

## లెండి ప్రాజెక్టు

మహారాష్ట్రలో ఉన్న ఈ ప్రాజెక్టు నుండి కాలువల నిర్మాణం ద్వారా ఆంధ్రప్రదేశ్ నిజామాబాద్ జిల్లాలో 22 వేల ఎకరాలకు నీరందించడానికి ఈ పథకం ఉద్దేశింపబడినది. అంచనా వ్యయం రూ.275 కోట్లు 2003-04లో రూ. 8 కోట్లు కేటాయించడమైనది.

## పోలవరం ఎత్తిపోతల పథకం

తూర్పుగోదావరి జిల్లాలో ఈ పథకాన్ని ప్రతిపాదించడమైనది. సాగునీరు, త్రాగునీరు అందించే అ పథకం అంచనా రూ.330 కోట్లు, సాంకేతిక నివేదిక తయారీలో వున్నది. 2003-04లో 0.75 కోట్లు కేటాయించడమైనది.

## అలీసాగర్ ఎత్తిపోతల పథకం

నిజామాబాద్ జిల్లాలో 53,793 ఎకరాలు నిజాం సాగర్ అయకట్టు చివరి భూములకు నీరందించడానికి ఉద్దేశింపబడింది. రూ.108 కోట్ల అంచనాతో కేంద్ర జల సంఘం ఆమోదానికి పంపడమైనది. 2003-04లో రూ. 6 కోట్లు కేటాయించడమైనది.

## గుత్పా ఎత్తిపోతల పథకం

38,792 ఎకరాలు నిజాంసాగర్ అయకట్టు చిట్టచివరి భూములకు నీరందించడానికి ఉద్దేశింపబడింది. ఇఎంసి నివేదికలు తయారీలో ఉన్నవి. 2003-04లో రూ.6 కోట్లు కేటాయించడమైనది.

## ఇతర పథకములు : తెలుగు గంగ

కృష్ణానది వరద జలాలలో 29 టి.ఎం.సి.లు, పెన్నార్ వరద ప్రవాహం 30 టి.ఎం.సి. నీటిని





వినియోగించి కర్నూలు జిల్లాలో 1.08 లక్షల ఎకరాలు, కడపలో 1.67 లక్షల ఎకరాలు, చిత్తూరులో 0.46 లక్షల ఎకరాలు, నెల్లూరు జిల్లా 2.54 లక్షల ఎకరాలు, మొత్తం 5.75 లక్షల ఎకరాలతో ఆరు తడి పంటలకు మరియు చెన్నై నగరానికి తాగునీరు అందించటానికి ఈ పథకం ఉద్దేశించబడింది. అంచనా రూ.2735 కోట్లు కాగా, మార్చి 2003 రూ.1542.32 కోట్లు ఖర్చుచేయడమైనది. 47,942 ఎకరాల సాగులోకి తేవడమైంది. 2003-04లో అదనంగా 1 లక్ష ఎకరాలకు నీరందించడానికి పనులు జరుగుతున్నాయి.

## ఎలిమినేటి మాధవరెడ్డి కాలువ (ఎస్.ఎల్.బి.సి.)

రెండు ఎత్తిపోతల పథకాలు గల ఈ ప్రాజెక్టు నల్గొండ జిల్లాలో ఎగువ కాలువ 2.2 లక్షల ఎకరాలకు దిగువ కాలువ 50 వేల ఎకరాలకు సాగు నీరందించటంతో బాటు 516 ఫ్లోరైడ్ పీడిత గ్రామాల ప్రజలకు మంచినీరు అందిస్తుంది. 1998-99 అంచనా రూ.1260 కోట్లు. 2003-04కు గాను రూ.80 కోట్లు కేటాయించడమైనది. ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

## నీలం సంజీవరెడ్డి సాగర్ (శ్రీశైలం డ్యాం)

1964లో పరిపాలన ఆమోదం పొందిన ఈ ప్రాజెక్టు ప్రారంభం నుండి మార్చి 2003 వరకు రూ.639.05 కోట్లు ఖర్చు చేయడమైనది. కుడివైపు పవర్ హౌస్ : 770 మెగావాట్ల విద్యుదుత్పాదక సామర్థ్యం గలది. ఎడమవైపు పవర్ హౌస్ : 900 మెగావాట్ల సామర్థ్యం గలది. జెన్‌కో ద్వారా పనులు జరుగుతున్నాయి. 2003-04లో రూ.10 కోట్లు కేటాయించడమైనది.

## శ్రీరాంసాగర్ వరద కాలువ

కరీంనగర్, వరంగల్, నల్గొండ జిల్లాలలో 2.2 లోల ఎకరాలకు సాగు నీరందించడానికి వరద ప్రవాహ కాలువ పథకం రూపొందించబడింది. తాజా అంచనాలు రూ.3000 కోట్లకు కేంద్ర జల సంఘం ఆమోదం తెలిపింది. ఎఐబిపి లేదా విదేశీ సహాయం క్రింద నిధులను సమకూర్చుకోవడానికి ప్రతిపాదించడమైనది. 2003-04లో రూ.65 కోట్లు కేటాయింపబడినవి.

ఇంకనూ శ్రీరాంసాగర్ 2వ దశ, నిజాంసాగర్ ప్రాజెక్టు, సింగూరు ప్రాజెక్టు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, నెట్టెంపాడు వంశధార 1వ దశ, వంశధార 2వ దశ, చాగల్నాడు, తారకరామ కృష్ణవేణి, తుంగభద్ర హైలెవెల్.

2వ దశ, పులివెందుల బ్రాంచి కాలువ, రాజోలిబండ మళ్ళింపు, తుంగభద్ర దిగువ కాలువ ఆధునికీకరణ, గోస నది, డ్రెయిన్ కమ్ వేల్పూరు కాలువ, ప్రకాశం బ్యారేజి, కృష్టా డెల్టా వ్యవస్థ ఆధునికీకరణ, గన్నవరం అక్విడెక్ట్, గోదావరి డెల్టా వ్యవస్థ, ఏలేరు రాజర్వాయరు ప్రాజెక్టు, శ్రీ గురు

రాఘవేంద్ర ఎత్తిపోతల పథకం, చిత్తూరు నీటి సరఫరా పథకం, పెన్నా నది కాలువ వ్యవస్థ పులిచింతల ప్రాజెక్టు, పోలవరం ప్రాజెక్టు, సోమశిల స్వర్ణముఖి లింక్ కెనాల్, వెలిగొండ ప్రాజెక్టు, హంద్రి-నీవా సుజల స్రవంతి పథకం, తోటపల్లి బ్యారేజి పథకం, గుండ్లకమ్మ రిజర్వాయరు, ఆంధ్ర ప్రాజెక్టు, బుగ్గవంక ప్రాజెక్టు, యోగివేమన రిజర్వాయరు పథకం, సూరంపాలెం రిజర్వాయరు ప్రాజెక్టు, జంఝావతి ప్రాజెక్టు, పెద్దేరు రిజర్వాయరు, సుద్దవాగు ప్రాజెక్టు, కొమరం బీమ్ ప్రాజెక్టు, భూపతిపాలెం రిజర్వాయరు, తారకరామ తీర్థ సాగరం రిజర్వాయర్ పథకం, సత్నాల ప్రాజెక్టు, కోయిల్ సాగర్ ఎత్తిపోతల సాగునీటి పథకం, సాదర్‌మట్ ఆనకట్ట, సాలివాగు ప్రాజెక్టు, గండిపాలెం రిజర్వాయరు ప్రాజెక్టు, బీమా ఎత్తిపోతల పథకం, సంగంబండ ప్రాజెక్టు వెలిగల్లు ప్రాజెక్టు, సుబ్బారెడ్డి సాగర్ ప్రాజెక్టు, రామప్ప సరస్సు, తాడిపూడి ఎత్తిపోతల పథకం, పాలెంవాగు ప్రాజెక్టు, గొల్లవాగు ప్రాజెక్టు, పెద్దవాగు ప్రాజెక్టు, పెద్దవాగు మళ్ళింపు పథకం - జగన్నాథ్‌పూర్, నీల్వాయి గ్రామం వద్ద పెద్దవాగు రిజర్వాయర్, రాలివాగు రిజర్వాయర్ పథకం ముత్తిడి వాగు రిజర్వాయర్, మోండికుంట వాగు రిజర్వాయరు, రాలివాగు ప్రాజెక్టు, ముసురుమిల్లి రిజర్వాయరు, పెద్దవాగు రిజర్వాయరు పథకం, బహుదా బ్యారేజి పథకం, ప్రాణహిత ప్రాజెక్టు వంటి పథకాలు, సర్వే చేయడం, పథకాలు రూపొందించడం, కేంద్ర జల సంఘం అనుమతులు పొందడం, నిధులు సమకూర్చుకోవడం కోసం ప్రతిపాదించడం, కార్యప్రణాళికలు చేయడం, అమలు చేయడం, పాక్షికంగా పనులు జరగడం లాంటి వివిధ దశలలో ఈ పథకాల అమలుకు తీవ్ర ప్రయత్నం జరుగుతున్నది.

## తెలంగాణ

మైనర్ ఇరిగేషన్ రంగంలో తెలంగాణా ప్రాంతంలో 140 కోట్ల రూపాయల వ్యయంతో 47,225 ఎకకాలకు నీరందించే విధంగా 45 మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు అమలు జరుగుతున్నాయి. ఇంతేకాక, 114.0 కోట్ల వ్యయంతో 51,000 ఎకరాలకు నీరందించేందుకు 37 పథకాలను రూపొందించడం జరిగినది. ఈ పనులు చేపట్టడానికి సిద్ధంగా వున్నాయి. ఇంకా 24 మైనర్ ఇరిగేషన్ పథకాలను గుర్తించారు. వీటిపై సమగ్ర పరిశీలన జరుగుతున్నది. 102.65 కోట్ల వ్యయంతో మొత్తం 1,54,500 ఎకరాల సాగునీటి సామర్థ్యం కలిగిన 2320, పాత మైనర్ ఇరిగేషన్ చెరువుల పనులను ప్రభుత్వం మంజూరు చేసినది. ఇందులో 1797 చెరువుల పనుల పూర్తయి 1,15,854 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరిగింది.

## రాయలసీమ

ఇదేవిధంగా రాయలసీమ ప్రాంతంలో 63,912 ఎకరాలకు నీరందించే 1007 మైనర్ ఇరిగేషన్ చెరువుల పునరుద్ధరణకు 61 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. 775 పనులు





పూర్తయి, 49,481 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరిగింది. ఈ ప్రాంతంలో కొత్తగా 16860 ఎకరాల నీటిపారుదల సామర్థ్యంతో 29 మైనర్ ఇరిగేసన్ పనులు రూ.51.0 కోట్ల వ్యయంతో ప్రస్తుతం అమలు జరుగుతున్నాయి. కొత్తగా 20,700 ఎకరాల ఆయకట్టు ఏర్పాటుకు 62 కోట్లు వ్యయమయ్యే 14 పథకాలను గుర్తించడ ం జరిగింది. వీటిని త్వరలో చేపట్టనున్నది. ఇంకా 17 పథకాలను గుర్తించారు. వీటిపై పరిశీలన చేపడుతున్నారు.

## ఆంధ్ర ప్రాంతం

ఆంధ్ర ప్రాంతంలో 47.0 కోట్ల వ్యయంతో 15,693 ఎకరాలకు నీరందించే విధంగా 12 మైనర్ ఇరిగేషన్ పథకాలు అమలు జరుగుతున్నాయి. ఇంతేకాక 12.00 కోట్ల వ్యయంతో 3596 ఎకరాలకు నీరందించే విధంగా 7 పథకాలను చేపట్టాలని ప్రతిపాదించడం జరిగింది. ఇంకా 8 పథకాలను గుర్తించడం జరిగింది. వాటిపై పరిశీలన చేపట్టడం జరుగుతున్నది. 62.50 కోట్ల వ్యయంతో 1,02,000 ఎకరాలకు నీరందించే 1621 మైనర్ ఇరిగేషన్ పాత చెరువుల పునరుద్ధరణను ప్రభుత్వం మంజూరు చేసింది. 1223 చెరువుల పనులు పూర్తయి 77,000 ఎకరాల స్థిరీకరణ జరిగింది.

## గ్యాప్ ఆయకట్టు స్థిరీకరణ

ఏనాడో రాజుల కాలం నుండి నిన్న మొన్నటి వరకు త్రవ్వబడి చెరువులు, కాలువలు, మట్టిపూడికలలో నిండుతాయి ప్రభుత్వం ఈనాడు అట్టి పురాతన ప్రాజెక్టులు, చెరువులు, కాలువలలో పూడికలు తీయించడం, అవసరమైన మరమ్మతులు చేసి గ్యాప్ ఆయకట్టు భూములకు తిరిగి సాగునీటి సదుపాయం కల్పించే కార్యక్రమం ముమ్మరంగా చేపట్టడమైనది.

## స్థిరీకరింపబడి గ్యాప్ ఆయకట్టు

| | | |
|---|---|---|
| 1. | తెలంగాణా జిల్లాలు : | 11.860 లక్షల ఎకరాలు |
| 2. | రాయలసీమ జిల్లాలు : | 2.320 లక్షల ఎకరాలు |
| 3. | ఆంధ్ర ప్రాంత జిల్లాలు: | 3.410 లక్షల ఎకరాలు |
| | మొత్తం : | 17.590 లోల ఎకరాలు |

# మైక్రోఇఱిగేషన్

సాంప్రదాయక పద్ధతిలో జరిగే వ్యవసాయం వల్ల కొన్ని అవాంఛనీయమైన పరిణామాలు ఎదురయ్యాయి. ఒకవైపు జనాభా పెరుగుతుండగా, సహజ వనరులు తగ్గిపోతున్నాయి. భూమి, నీరుల తలసరి లభ్యత తగ్గుతోంది. వివిధ రంగాల మధ్య నీటి కోసం పోటీ నానాటికీ తీవ్రమవుతోంది. భూమికోత, నీరు నిల్వ ఉండటం మొదలైన కారణాల వల్ల వ్యవసాయం దెబ్బతింటోంది. మరోవైపు భూగర్భ జలాలను అధికంగా వాడటం వల్ల భూగర్భ జలమట్టం తగ్గిపోతుంది. వ్యవసాయంలో రసాయనిక మందుల వాడకం వల్ల భూగర్భజలాల నాణ్యత క్షీణించటమే కాక, వాతావరణం కలుషితమవుతోంది.

- ఈ పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వాడుకోవటం ప్రాధాన్యతాంశంగా గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయించింది.
- డ్రిప్ ఇరిగేషన్ (బిందు సేద్యం), స్ప్రింక్లర్ ఇరిగేషన్ (తుంపర సేద్యం), మైక్రో స్ప్రే (సూక్ష్మ జల్లు) మొదలైన పద్ధతుల ద్వారా వ్యవసాయం చేయటాన్ని ప్రోత్సహించడమే మినీ ఇరిగేషన్ ప్రాజెక్టు.



- ఈ ప్రాజెక్టు వల్ల నీటిని పొదుపుగా వాడుకోవడానికి, విద్యుత్‌ను కూడా పొదుపు చేయడానికి అవకాశం ఏర్పడుతుంది.
- నీటిని జాగ్రత్తగా వాడుకున్నందువల్ల పర్యావరణ పరిరక్షణకు కూడా దోహద పడుతుంది.
- రాష్ట్రంలోని ఆయకట్టు పరిధిలోకి రాని అన్ని మండలాలలో ఈ ప్రాజెక్టును అమలు చేస్తారు.
- ఈ ప్రాజెక్టు కింద ప్రయోజనం పొందాలంటే రైతులు విద్యుత్ కనెక్షన్, నీటి వనరులు కలిగి ఉండాలి.
- ఈ ప్రాజెక్టు మొదటిదశలో 2.5 లక్షల హెక్టార్లలో అమలు చేస్తారు.
- ఈ ప్రాజెక్టు కోసం రూ.1120 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తుంది.
- ప్రభుత్వం 50 శాతం సబ్సిడీగా ఇస్తుంది. రైతులు సొంతంగా కాని, బ్యాంకు రుణంగా కాని, మిగిలిన 50 శాతం వ్యయం భరించాలి.
- ఈ ప్రాజెక్టులో పాల్గొనేందుకు అన్ని ప్రధాన డ్రిప్ ఇరిగేషన్ కంపెనీలకు అనుమతి ఇస్తారు.





# సాగునీటి సంఘాలు

నీటిపారుదల రంగంలో సాగునీటి సంఘాల ఏర్పాటు విప్లవాత్మకమైన మార్పులు తెచ్చింది. నీటిపారుదల వ్యవస్థపై రైతులకే అధికారాన్ని, బాధ్యతను అప్పగించిన విశిష్ట, వినూత్న, విప్లవాత్మక ప్రయోగమే సాగునీటి సంఘాల నేర్పాటు. దేశంలో ఎక్కడా చేపట్టని ఈ ప్రక్రియవల్ల రైతులు తమ వ్యవహారాలను తామే నిర్ణయించుకొనే అవకాశం లభించింది.

- సాగునీటిని సమర్థవంతంగా, సమానంగా పంపిణీచేయడం, నీటిపారుదల వ్యవస్థను రైతులే పద్ధతి ప్రకారం అభివృద్ధిపరచటం, నిర్వహించటం ఈ వ్యవస్థలోని ప్రయోజనాలు.
- సాగునీటి సంఘాలను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభ/త్వం 1997 ఏప్రిల్‌లో రైతుల నీటిపారుదల నిర్వహణా చట్టాన్ని తీసుకువచ్చి 1997 జూన్‌లో ఎన్నికలు నిర్వహించింది.
- ఈ ఎన్నికల్లో 10,292 సాగునీటి సంఘాలు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికయ్యాయి. 1997 నవంబరులో జరిగిన ఎన్నికల్లో 173 డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఎన్నికలు జరిగాయి.
- సాగునీటి సంఘాలు జూన్ 1997లో ప్రారంభమయ్యాయి. ప్రపంచ బ్యాంకు సహాయంతో అమలయ్యే ఆర్థిక పునర్నిర్మాణ ప్రాజెక్టు క్రింద నీటిపారుదల రంగానికి అత్యధిక మొత్తంలో 1481.58 కోట్ల రూపాయలను సవరించిన అంచనాలతో కేటాయించబడినది.
- 1998-1999 సంవత్సరంలో నీటి సంఘాలు 21,406 పనులను రూ.118.82 కోట్ల రూపాయలతో పూర్తి చేశాయి.
- 1999-2000 సంవత్సరంలో సాగనీటి సంఘాలు 17,185 పనులను రూ.139.60 కోట్లతో పూర్తి చేశాయి.
- 2000-2002 సంవత్సరంలో (2సం.లలో) 4948 చిన్ననీటి చెరువులను 225.81 కోట్ల రూపాయలతో కనీస పునరుద్ధరణ చేసేందుకు చేపట్టడం జరిగింది. దీనివలన 5 లక్షలు 78 వేల హెక్టార్ల విస్తీర్ణానికి ప్రయోజనం కలుగుతుంది.
- 2000-2001 సంవత్సరంలో సాగునీటి సంఘాలు 6950 పనులు, 147 చురువులు మరమ్మత్తు పనులు రూ.105 కోట్లతో పూర్తి చేశాయి.
- 2001-2002 సంవత్సరంలో సాగునీటి సంఘాలు 6,100 పనులు, 1,144చెరువుల మరమ్మత్తు పనులు 112,81 కోట్ల రూపాయలతో పూర్తి చేశాయి.
- 2002-2003 సంవత్సరంలో 820 పనులు 1703 చెరువుల మరమ్మత్తు పనులు 103.00 కోట్ల రూపాయలతో పూర్తి చేశాయి.
- నేటి వరకు అనగా 1998-2003 (మార్చి 2003 వరకు) సుమారు 52,500 పనులను, సుమారు రూ.579 కోట్లతో పూర్తి చేసి సుమారు 10.08 లక్షల ఎకరాల చివరి భూములకు సాగునీటిని అందించడం జరిగింది.

## మహిళలకు నూతన సంక్షేమ సేవలు

### డ్వాక్రా మహిళలకు

- గృహిణి (డ్వాక్రా) కింద 36,452 ఇళ్ళు నిర్మించబడతాయి.
- స్వయం సహాయక గ్రూపులకు చెందిన మైనారిటీస్ మహిళలకు 10,000 మందికి రూ.5000 వంతున రుణ సహాయం.

### జోగినుల పునరావాసం

- ఇప్పటికే రూ.22.89 కోట్ల ఖర్చుతో 20,095 మంది జోగిని స్త్రీల పునరావాసం జరిగింది.
- మిగతా 2699 జోగిని స్త్రీలకు రూ.5.40 కోట్ల ఖర్చుతో పునరావాసం కల్పించబడుతుంది.
- సాంఘిక సంక్షేమ పద్దు నుండి ఈ నిధులు సమకూర్చబడతాయి.

### విద్యార్థినులకు సైకిళ్ళు

- రూ.30 కోట్ల వ్యయంతో 2 లక్షల మంది విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ.
- ప్రభుత్వ/స్థానిక సంస్థల పాఠశాలల్లోను, ఎయిడెడ్ పాఠశాలల్లోను 8వ తరగతి నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వరకు చదువుతున్న, పేద కుటుంబాల నుండి వచ్చిన బాలికలకు ప్రయోజనం.
- ఉన్నత పాఠశాల విద్యా కమిటీ లబ్దిదార్ల దరఖాస్తులను పరిశీలిస్తుంది.
- 2 కి.మీ. పైగా దూరం నుండి పాఠశాలకు రావాల్సిన బాలికలకు ప్రాధాన్యం.
- జూనియర్ కాలేజి విద్యార్థుల నుండి లబ్దిదార్లను ప్రిన్సిపాల్, ఇద్దరు లెక్చరర్లు, మండల సమాఖ్య ప్రతినిధితో కూడిన కమిటీ ఎంపిక చేస్తుంది.
- వికలాంగులైన విద్యార్థినులకు 3 చక్రాల సైకిళ్ళు ఇవ్వడం జరుగుతుంది.
- చదవడం మానేసిన వారి నుండి సైకిల్‌ను తిరిగి తీసుకుని, మరొక అర్హురాలైన విద్యార్థినికి ఇవ్వడం జరుగుతుంది.





## మహిళాభివృద్ధి - శిశు సంక్షేమం

తల్లి కడుపులో పడిన నాటి నుంచి క్రమం విడువకుండా - ఆ బిడ్డ ఆరోగ్యంగా పుట్టి అంచెలంచెలుగా పెరిగి, విద్యాబుద్ధులు నేర్చుకుని, నవ యవ్వనంలో తిరిగి ఆరోగ్యమైన పిల్లలకు జన్మనిచ్చి, వారిని పెంచి పెద్ద చేయడం దాకా - దాదాపు సంపూర్ణంగా మహిళా జీవిత చక్రంలో దాదాపు అన్ని దశలకు చేయూతనిస్తూ పలు కార్యక్రమాలు, పథకాల ద్వారా మహిళాభివృద్ధి - శిశు సంక్షేమ శాఖ తన ఉనికిని సార్థకం చేసుకుంటున్నది.

ఈ శాఖ ప్రత్యక్షంగా అమలు చేస్తున్న అనేక సేవా కార్యక్రమాల ఫలితం పరోక్షంగా మానవ అభివృద్ధి సూచికలపై ప్రభావం వేస్తున్నది. సంపూర్ణ ఆరోగ్యం గల శిశువుల జననానికి దోహదం జరగడం, శిశు మరణాల రేటు, బాలల మరణాల రేటు, ప్రసూతి మరణాల రేటు తగ్గడం వల్ల ఈ కార్యక్రమాల అమలు ఎంత అవసరమో, అవి ఎంత చక్కగా అమలు జరుగుతున్నాయో స్పష్టమవుతున్నది. ఈ శాఖ కార్యక్రమాలు - బాలలు, మహిళలలో పౌష్టికాహార లోపం సరిదిద్దడంతోపాటుగా బాలలను ప్రాథమిక విద్య నేర్చుకోవడానికి ఉపకరించాయి.



మహిళాభివృద్ధి - శిశు సంక్షేమం నిమిత్తమై ఈ శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలు - పథకాలు సమగ్ర శిశు అభివృద్ధికి దోహదం చేసే విధంగాను, నిరుపేద, అనాథ మహిళలు - శిశువులకు ఆశ్రయమిచ్చిన సంస్థల సమర్థంగా నిర్వహించడానికి అనువుగాను వున్నాయి.

రాష్ట్ర వ్యాప్తంగా 23 జిల్లాలలో 54,133 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఆరేండ్లలోపు పిల్లలకు, గర్భవతులకు, బాలింతలకు ఆహార, ఆరోగ్య, విద్య, వైద్య సేవలను "సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం" ద్వారా ఈ శాఖ అమలు చేస్తున్నది. ఈ పథకం క్రింద 86 లక్షల మంది లబ్ది పొందుతున్నారు.

ఆరేండ్లలోపు పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషకాహారాన్ని "అనుబంధ పోషకాహార పథకం" ద్వారా అందజేస్తున్నారు. ఈ పథకం ద్వారా 26 లక్షల మంది లబ్ది పొందుతున్నారు.

బాలికల పట్ల కొనసాగుతున్న వివక్షతను రూపుమాపడానికి, పాఠశాలకు వెళ్లే బాలికల సంఖ్యను పెంచడానికి, బాల్య వివాహాలను అదుపు చేయడానికి "బాలికా సంరక్షణ పథకం" అమలు చేస్తున్నారు. ఈ పథకం క్రింద ఒకేసారి లబ్దిదారైన బాలిక పేరున ఐదువేల రూపాయలు డిపాజిట్ చేయడం జరుగుతుంది. ఇరవై సంవత్సరాల తర్వాత వడ్డీతో సహా ఈ మొత్తాన్ని బాలికకు అందజేస్తారు.

అయితే ఈ పథకాన్ని బాలికపై అమలు చేయాలంటే - కుటుంబంలో ఇద్దరు సంతానమే వుండాలి. ఇద్దరూ బాలికలే వుంటే అందులో ఈ పథకానికి ఒకే బాలిక అర్హురాలవుతుంది. బాలిక వయసు రెండు సంవత్సరాలకు మించరాదు, కుటుంబ ఆదాయం సంవత్సరానికి పదకొండు వేల రూపాయలకు మించరాదు. ఈ యేడాది ఈ పథకం క్రింద 65063 మంది లబ్ధిదారులున్నారు.

సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకంలోని మరొక ముఖ్యమైన సేవ "పూర్వ ప్రాథమిక విద్య". అంగన్‌వాడీ కేంద్రంలో 3 నుంచి 6 సంవత్సరాలలోపు బాలబాలికలకు ఆట పాటలతో విద్యను అందిస్తారు. బాలబాలికలతో సామాజిక, శారీరక, మానసిక అభివృద్ధులకు పునాది వేయడం, ఈ విద్య ద్వారా జరుగుతుంది. ఈ పథకం క్రింద 13,16,974 మంది బాలబాలికలు లబ్ధిపొందుతున్నారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రాథమిక పాఠశాలల్లో 2,18,192 మంది బాలలు నమోదయ్యారు.

బాలికల పట్ల సమాజంలో పేరుకుపోయి వున్న వివక్షతను తొలగించి, వారి పోషణ, ఆరోగ్య స్థాయి పెంచి, వివిధ అంశాలపై వారికి విజ్ఞానం పెంపొందించి, వృత్తి శిక్షణా కార్యక్రమాల ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యం కలిగించి బాలికల సంపూర్ణాభివృద్ధికి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కృషి చేస్తున్నది. ఈ కిషోర బాలికా పథకం క్రింద 11-17 సంవత్సరాల వయస్సులో వున్న బాలికలకు ఆహారం, ఆరోగ్యం, శుభ్రత, కుటుంబ సంక్షేమం, ఎయిడ్స్, యవ్వనంలో దశలు, స్త్రీల హక్కులు, చట్టాలు, లింగ వివక్షత ఇత్యాది అంశాలలో అవగాహన - శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు.

అంతేకాకుండా రాష్ట్రంలోని 81 బాల సదనాలలో వున్న ఐదు వేల మంది అనాథ బాలికలకు ఉచిత భోజన సౌకర్యం కలిగించడం, విద్యాభ్యాసానికి దోహదం చేయడం మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా జరుగుతున్నది. అలాగే - మహిళలకు సంబంధించిన 36 సదనాలలో దాదాపు రెండున్నర వేల మందికి ఆశ్రయం కల్పించడం జరిగింఇక ది. తల్లిగానీ, తండ్రి గాని లేని అనాథ బాలికలు బాల సదనాలలో ఆశ్రయం పొందడానికి అర్హులు. అట్లాగే - అభాగ్య మహిళలకు, భర్త నిరాదరణకు గురైన స్త్రీలకు, నిరాశ్రయులైన వృద్ధ మహిళకు మహిళా సదనాలలో ఆశ్రయం కల్పిస్తారు.

పలు చట్టాల వల్ల, సామాజిక ఆర్థిక కార్యక్రమాల వల్ల ఏమాత్రం ప్రయోజనం పొందని ఎందరో మహిళల సమస్యల పరిష్కారానికి వీలుగా మహిళా కమీషన్ ఏర్పాటు చేయడం జరిగింది. 2002-03 సంవత్సరానికి ఈ కమీషన్‌కు 34.15 లక్షల రూపాయల బడ్జెట్ కేటాయించారు.



రైతు - మహిళా జన్మభూమి

అసాంఘిక శక్తుల ఉచ్చులో చిక్కి లేదా, కుటుంబ పోషణార్థమై వ్యభిచార కూపంలో మ్రగ్గుతున్న మహిళల వెలికితీసి పునరావాసం కల్పించే కేంద్ర పథకం - "స్వాధార్". ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 75 శాతం నిధులు అందించగా, 25 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుతున్నది. ఈ పథకం క్రింద బాధిత మహిళలకు ఆశ్రయం కల్పించడం, ఆహారం, దుస్తులు ఇవ్వడం, కౌన్సిలింగ్ చేసి పునరావాసం కల్పించడం లక్ష్యం. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 2003-04 సంవత్సరానికి 61.26 లక్షల రూపాయలు మంజూరు చేయగా, రాష్ట్ర ప్రభుత్వం - 20.42 లక్షల రూపాయలు సమకూర్చింది.

లోగడ గల ఇందిరా మహిళా యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం - "మహిళల సమగ్ర సాధికారత కార్యక్రమం"గా తీర్చిదిద్దింది. దీనికి "స్వయంసిద్ధ"గా నామకరణం చేసింది.

ఈ కార్యక్రమం ద్వారా అన్ని రంగాల్లో మహిళల్లో స్వయం సహాయ శక్తి, సాధికారత పెంపొందించడం లక్ష్యం. ఈ పథకం క్రింద ఆంధ్రప్రదేశ్‌లో 38 ప్రాజెక్టులు కేంద్రం మంజూరు చేసింది. ప్రతి ప్రాజెక్టులో వంద బృందాలు, ప్రతి బృందంలో 15 నుంచి 20 మంది సభ్యులు వుంటారు. 2002-2003 సంవత్సరానికి గాను ఈ పథకానికి 47.50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. 2003-2004 సంవత్సరానికి ఈ పథకం క్రింద 607.24 లక్షల రూపాయలు ప్రతిపాదించారు.

2003-2004 సంవత్సరానికి కొనసాగుతున్న పథకాలన్నీ కొనసాగిస్తూ - మొత్తం 52703.72 లక్షల రూపాయల బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించింది. ఇందులో ప్రణాళిక పద్దు క్రింద - 49771.20 లక్షల రూపాయలు, ప్రణాళికేతర పద్దు క్రింద - 2932.52 లక్షల రూపాయలు కేటాయించారు. గత యేడాది కన్నా ప్రణాళిక పద్దు - 20283.87 లక్షల రూపాయలు, ప్రణాళికేతర పద్దు - 110.98 లక్షల రూపాయలకు పెంచడం మహిళాభివృద్ధి - శిశు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను తెలుపుతున్నది.



## బాలికా సంరక్షణ పథకం - మార్గదర్శక సూత్రాలు

దారిద్ర్యరేఖ దిగువన ఉండి, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకొని ఉన్న కుటుంబంలో ఒక అబ్బాయి, ఒక అమ్మాయి ఉండి, అమ్మాయి వయసు రెండేళ్ళు లోపు ఉంటే, ఆ అమ్మాయి బాలికా సంరక్షణ పథకం క్రింద లబ్ధి పొందడానికి అర్హురాలు లవుతుంది. ఇటువంటి కుటుంబాలకు మూడవ ప్రాధ్యానత ఇవ్వబడుతుంది.

దారిద్ర్యరేఖ దిగువన ఉండి, కేటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకొని ఉండి, ఒకే ఒక అమ్మాయి ఉంటే, ఆ అమ్మాయి వయసు 3సం॥ లోపు ఉంటే, మొదటి ప్రాధాన్యత కింద లబ్ధి పొందవచ్చు

### ఎలా దరఖాస్తు చేయాలి?

ఈ పథకం కింద లబ్ధి పొందదలచిన వారు సమీప ఎమ్మార్వో కార్యాలయంలో లభించే దరఖాస్తును పూర్తి చేయాలి. అందులో బిడ్డపేరు, పుట్టిన తేది, తల్లిదండ్రుల పేర్లు, కులం, చిరునామా, తల్లిదండ్రుల పుట్టిన తేది, ఉద్యోగ వివరాలు, వార్షికాదాయం, బిడ్డ తల్లి అత్యాచారానికి బలైనదా/ విధవరాలా, మొదటి బిడ్డ పేరు, పుట్టిన తేదీ, కుటుంబ నియంత్రణ వివరాలు స్పష్టంగా పేర్కొనాలి. దరఖాస్తుపై తల్లిదండ్రులిద్దరూ సంతకం చేయాలి.

### దరఖాస్తుతో జత చేయాల్సిన డాక్యుమెంట్లు

- పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం
- వార్షికాదాయం ధృవీకరణ పత్రం
- కుల ధృవీకరణ పత్రం
- కుటుంబ నియంత్రణ ధృవీకరణ పత్రం
- తల్లిదండ్రుల వాంగ్మూల / అంగీకార పత్రం

## ఎ.యన్.యం అభ్యర్థులకు ప్రాంగణాలలో ఉచిత శిక్షణ

2003 సంవత్సరాన్ని కశోర బాలిక సంవత్సరంగా ప్రకటించినందున 10వ తరగతి పాసై 15 సం॥ - 18 సం॥ మధ్య వయస్కులైన ప్రపంచ బ్యాంకు పరిథిలో పని చేయుచున్న అంగన్‌వాడి కేంద్రములలో నమోదైన కిశోర బాల్లికల కొరకు ఎ.యన్.యం. (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ (స్త్రీ) శిక్షణ మహిళా ప్రాంగణములో ఉచితంగా యివ్వబడును. ఔత్సాహికులైన కిశోర బాలికలు (వారి కుటుంబ ఆదాయం సం॥నకు రూ.11,000/- మించరాదు) సంబంధిత సి.డి.డి.ఒ.(ప్రాజెక్టు అధికారిణి) గారికి దరఖాస్తు చేసుకొనవలయును.





## స్వయం సహాయక బృందాల ద్వారా సాధికారత

సామాజిక-ఆర్థికపరమైన నిరుపేదతనాన్ని పరిష్కరించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల సాధికారత అనే వ్యూహాన్ని రూపొందించింది. స్వయం సహాయక కార్యక్రమాల ద్వారా పొదుపు చేయడాన్ని మహిళలు ఒక ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దారు. ప్రతిరోజుకొక రూపాయి చొప్పున పొదుపు చేస్తూ స్వయం సహాయక బృందాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఈ అభివృద్ధి కార్యక్రమంలో అగ్రభాగాన నిలిచారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం స్వయం సహాయక బృందాలకు వివిధ కార్యక్రమాల క్రింద రివాల్వింగ్ నిధి/మ్యాచింగ్ గ్రాంటు రూపేణా ఇష్టపూర్వకంగా సహకరిస్తున్నది.

### స్వయం సహాయక బృందాలు - ఒక ఉద్యమం

ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 4.51 లక్షల మహిళా స్వయం సహాయక బృందాలు వున్నాయి. వాటిలో దాదాపు 60.56 లక్షల మంది నిరుపేద మహిళలు సభ్యులుగా వున్నారు. దేశం మొత్తం మీద గల స్వయం సహాయక బృందాలలో కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే సుమారు సగం వున్నాయి. స్వయం సహాయక బృందాలనే డ్వాక్రా కార్యక్రమంగా పేర్కొంటారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళలు, బాలల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమమే - డ్వాక్రా కార్యక్రమం. 1994 దాకా కేవలం 10 వేల బృందాలు మాత్రమే వుండేవి. కాని గత ఆరేండ్ల కాలంలో స్వయం సహాయక బృందాల కార్యక్రమం బాగా ఊపందుకున్నది. స్వయం సహాయక బృందాలు కేవలం పొదుపు చేయడమే కాకుండా మూలనిధి నుంచి ఆదాయ కల్పనా కార్యక్రమాలకు రుణాలు స్వీకరిస్తాయి. స్వయం సహాయక బృందాల మూలనిధిలో - పొదుపు చేసే మొత్తం, ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం, బ్యాంకుల రుణం చేరి వుంటుంది. ఈ స్వయం సహాయక బృందాలు ఇంతవరకు 1432.18 కోట్ల రూపాయల మూలనిధి సేకరించింది. వచ్చే యేడాది కాలంలో ఈ మూలనిధి 1600.00 కోట్ల రూపాయలకు పెరగగలదని అంచనా.



మహిళల స్వయం సహాయక బృందాల సామాజిక - ఆర్థిక సర్వేను వివిధ జిల్లా గ్రామీణ అభివృద్ధి ఏజెన్సీలు (డిఆర్‌డిఎ) నిర్వహించగా - ఈ పథకం వల్ల మహిళల ఆదాయం 1500 రూపాయల నుంచి 1800 రూపాయల దాకా అదనంగా పెరిగినట్లు స్పష్టమైంది. అంతేకాకుండా కుటుంబ సంక్షేమం, ఆరోగ్యం, పౌష్టికాహారం, విద్యాపరంగా తమ స్థాయి పెంచుకోవడానికి,

పరిసరాలకు సంబంధించిన చైతన్యం కలగడం, పరిశుభ్రమైన త్రాగునీటిని వాడడం, స్వయం ఆరోగ్యానికి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం ఇత్యాది కార్యక్రమాల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం గమనించవచ్చు. స్వయం సహాయక బృందాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో గ్రామీణ అభివృద్ధి ఆశించి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భాగస్వాముల చేస్తూ రూపకల్పన చేసిన 'జన్మభూమి' కార్యక్రమంలో క్రమం తప్పకుండా పాల్గొనడం ఆహ్వానించదగిన పరిణామం.

## "డోమ్వా"

- డ్వాక్రా తరహాలోనే "డోమ్వా" పథకం ప్రారంభం. 3,780 బృందాల ఏర్పాటు. 144.49 లక్షల రివాల్వింగ్ ఫండ్‌తో 1009 బృందాలకు సహాయం.
- అనాథలైన మహిళలకోసం "తత్కాల్ పథకం" రూ.11.61 కోట్లతో 18,374 మంది లబ్ధిదారులకు ప్రయోజనం.

## డ్వాక్వా

- గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద మహిళలను సంఘలిత పరచి వారిలో సంఘిక, ఆర్థిక చైతన్యం కలిగించిన డ్వాక్రా గ్రూపులను ప్రేరణగా తీసుకొని పట్టణ మురికి, పేద ప్రాంతాల మహిళల కోసం 1997లో డ్వాక్వా పథకం ప్రవేశపెట్టబడింది.
- సమాజంలో పగభాగమైన మహిళల శక్తిని సద్వినియోగం చేసుకొనే ఉద్దేశంతో పట్టణ మురికి వాడల అభివీద్ధి కోసం ప్రభుత్వం మొదటిసారిగా పేద, బలహీన వర్గాల మహిళలను కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసొటీ ఏర్పాటుతో సంఘటిత పర్చింది.



- ప్రభుత్వం ప్రయోగాత్మకంగా 110 మహిళా గ్రూపులను 58 మున్సిపాలిటీల్లో కమ్యూనిటీ పానిటేషన్ బాధ్యతను అప్పగించగా 91 గ్రూపులు సమర్థవంతంగా పనులను నిర్వహిస్తున్నాయి.
- పచ్చదనం-పరిశుభ్రత, జన్మభూమి, అక్షరాస్యత, పల్స్‌పోలియో మొదలైన ప్రభుత్వ కార్యక్రమాల్లో కూడా వీరిని భాగస్వాములను చేసింది.





- పట్టణాల్లోని మురికివాడలలో మౌలిక పసతులకు సంబంధించిన పనులను ఈ గ్రూపులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నాయి

## "గృహిణి" పథకం

స్వయం సహాయక బృందాలకు చెందిన గ్రామీణ మహిళలో ఎవరి ఆదాయం 32 వేలకు తక్కువగా వుండి, పక్కా గృహాలు లేవో అట్టి వారికి రాష్ట్ర ప్రభుత్వం "గృహిణి" అనే కొత్త గృహ నిర్మాణ పథకం ప్రవేశపెట్టింది. 40 వేల రూపాయల ఖర్చుతో ఈ పథకం క్రింద గృహం నిర్మిస్తారు. అందులో 10 వేల రూపాయల సబ్సిడీగా ఇస్తారు. మిగతా 30 వేల రూపాయలు బ్యాంకుల నుంచి రుణంగా అందిస్తారు. ఈ పథకాన్ని రాష్ట్రంలోని 22 గ్రామీణ జిల్లాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టారు. కేవలం 'ఏ' గ్రేడు మహిళా స్వయం సహాయక బృందాలకే ఈ అవకాశం ఇస్తారు. 2003-04 సంవత్సరంలో ఈ పథకం క్రింద 32187 గృహాలు నిర్మించడానికి ప్రతిపాదించారు.

## మధ్యాహ్న భోజన కార్యక్రమం - డ్వాక్రా బృందాలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంతాలలో అమలు చేసే ఏజెన్సీలుగా స్వయం సహాయక బృందాలను నియామకం చేశారు. 53,156 మహిళా స్వయం సహాయక బృందాలు (డ్వాక్రా గ్రూపులు) మొత్తం 22 గ్రామీణ జిల్లాల్లో మధ్యాహ్న భోజన కార్యక్రమం అమలు చేసే ఏజెన్సీలుగా పనిచేస్తున్నాయి.

కొన్ని జిల్లాలలో నర్సరీలు పెంచే కార్యక్రమం, వాటర్‌షెడ్ నిర్వహణ కూడా మహిళలకు అప్పగించడం జరిగింది. అంతేకాకుండా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించే బాధ్యత కొన్ని చోట్ల మహిళలకు ఇచ్చారు. కొన్ని మహిళా స్వయం సహాయక నిమగ్నమయ్యారు. వడ్డీ వ్యాపారుల బెడద కూడా గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక బృందాల ప్రభావం వల్ల తగ్గిపోయింది. విద్య, బాలికల విద్య, పిల్లలకు టీకాలు వేయించడం, ఇత్యాది ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థంగా అమలు చేయడంలో స్వయం సహాయక బృందాలకు చెందిన చైతన్యపూరితమైన ఆరువేల మంది మహిళలు - సర్పంచ్‌లుగా, వార్డ్ మెంబర్లుగా, ఎం.పి.టి.సి.లు, జెడ్‌పిటిసిలు, మండల అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

## మహిళల ఆరోగ్య పరిరక్షణకు 'దీపం'

దారిద్ర్యరేఖకు దిగువన అలమటిస్తూ, వంట చెరకు వాడకంతో మసిబారిపోయిన గ్రామీణ - పట్టణ మహిళల జీవితాలలో నిజంగానే దీపం వెలిగించే పథకం - "దీపం". 14.2 కిలోల ఎల్.పి.జి. కనెక్షన్‌లు 30 లక్షల కుటుంబాలకు పంపిణీ చేయాలని లక్ష్యం పెట్టుకుని ఇంతవరకు 22.69 లక్షల కుటుంబాలకు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సిలెండర్లు, రెగ్యులేటర్ల సెక్యూరిటీ డిపాజిట్ క్రింద ఇంతవరకు 211.49 కోట్ల రూపాయలు 18వ జన్మభూమి పూర్తయ్యేనాటికి చెల్లించింది. దీనివల్ల గ్రామీణ మహిళలకు 16.83 లక్షల గ్యాస్ కనెక్షన్‌లు, పట్టణ మహిళలకు 5.86 లక్షల గ్యాస్ కనెక్షన్‌లు లభించాయి.

వచ్చే జూన్ ఒకటో తేదీ నుంచి నిర్వహించనున్న పందొమ్మిదవ జన్మభూమిలో లక్షన్నర గ్యాస్ కనెక్షన్‌లు "దీపం" పథకం క్రింద మంజూరు చేయ ప్రతిపాదించారు. ఇందుకోసం 11.25 కోట్ల రూపాయలు విడుదల చేశారు. ఈ మొత్తం గ్యాస్ కనెక్షన్‌లలో లక్ష గ్యాస్ కనెక్షన్‌లు గ్రామీణ ప్రాంత మహిళలకు 50 వేల గ్యాస్ కనెక్షన్‌లు పట్టణ ప్రాంత మహిళలకు పంపిణీ చేస్తారు.

## గ్రామీణ పేదరికం నిర్మూలించే వినూత్న "వెలుగు"

తరతరాలుగా గ్రామీణ ప్రాంతాలలో పేదరికం కోరల క్రిందపడి నలిగిపోతున్న ఇరవై ఆరు లక్షల కుటుంబాలను దారిద్ర్యరేఖకు ఎగువకు తెచ్చి, వారి జీవితాలలో వెలుగురేఖలు ప్రసరింప చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వినూత్న కార్యక్రమం - "వెలుగు". విజన్ 2020లో ప్రస్తావించిన మేరకు - రాష్ట్రంలో అన్ని కుటుంబాలు తిండి, బట్ట, గూడుకు కొదువలేక స్వర్ణభూమిగా జన్మభూమి అయిన ఆంధ్రభూమిని రూపొందించే దిశలో ఈ కార్యక్రమం కొనసాగుతున్నది. గ్రామీణ పేదరిక నిర్మూలనా సొసైటీ (ఎస్.ఇ.ఆర్.పి.) పేరుతో ఒక స్వతంత్ర, స్వయం నిర్ణయాధికార సంస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సంస్థతో పాటుగా గ్రామీణ అభివృద్ధి శాఖ, రాష్ట్రంలో ప్రతి కుటుంబం వాసిగల జీవితం గడపడానికీ, అందుకుగాను నిరుపేదలకు కావలసిన అనేక సౌకర్యాలను కూర్చుతూ వివిధ పథకాలను అమలు చేస్తున్నది.







తొలుతొలుత రాష్ట్రంలో ఎంతగానో వెనకబడిన ఆదిలాబాద్ జిల్లాలో ఈ వినూత్న 'వెలుగు' కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారు. రెండోదశ 17వ విడత జన్మభూమి సందర్భంగా వెలుగు తొలిదశ ఆరు జిల్లాలు - ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, అనంతపూర్, చిత్తూర్, శ్రీకాకుళం, విజయనగరంలలోని వెనకబడిన 180 మండలాల్లో అమలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ఆశాజనకమైన ఫలితాలు వచ్చినందున ప్రపంచ బ్యాంకు 2000-2005 సంవత్సరాల్లో 593 కోట్ల రూపాయల ఆర్థిక సహకారం అందించడానికి అంగీకరించింది. మరో 136 మండలాలకు 'వెలుగు' విస్తరించారు. ఆ తర్వాత రెండోదశ 'వెలుగు' కార్యక్రమం 17వ విడత జన్మభూమి సందర్భంగా ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఇది మిగతా 16 జిల్లాలలోని 548 వెనకబడిన మండలాల్లో అమలు చేస్తున్నారు. దీనికి ప్రపంచ బ్యాంకు ద్వారా 800 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం లభిస్తుంది. మొత్తం మీద రాష్ట్రంలోని 22 జిల్లాలలోని 864 గ్రామీణ మండలాలలో గ్రామీణ పేదరిక నిర్మూలనకు ఈ "వెలుగు" కార్యక్రమం అమలు చేస్తున్నారు. దీనివల్ల 30 లక్షల మంది నిరుపేదలు లబ్ధిపొందుతున్నారు.

నిరుపేద గ్రామీణుల శక్తి సామర్థ్యాలు పెంచి, వారి జీవన స్థాయిని పెంపొందించడం ఈ 'వెలుగు' లక్ష్యం. ముఖ్యంగా ఈ వెలుగు పథకం స్త్రీల సాధికారత కోసం నిర్దేశించారు. పథకం ప్రణాళిక నుంచి అమలు పరచడం, ఫలితాలు సాధించేదాకా అంతా నిరుపేదలే వ్యూహకర్తలుగా వ్యవహరించడం విశేషం. ఈ పథకం ద్వారా బాలికల విద్యా వ్యాప్తికి దోహదం చేస్తూ, తద్వారా పేద వర్గాల్లో బాల కార్మికుల సంఖ్యను తగ్గించే కృషి చేయడం జరుగుతున్నది.

వీరు కాకుండా - గ్రామీణ నిరుపేదలలో అత్యధిక సంఖ్యాకులు దళితులు, గిరిజనులు, ఇతర వెనకబడిన వర్గాలకు చెందిన వ్యవసాయ కూలీలు వుండడం వల్ల "వెలుగు" వల్ల వారే ప్రయోజనం పొందుతున్నారు. భూమిలేని, ఆస్తి లేని కనీసం స్థిరంగా జీవితం గడపలేకుండా వున్న నిరుపేదల కోసం దీన్ని నిర్దేశించారు. మత, కుల, వర్గ బేధాలు లేకుండా కఠిక దారిద్ర్యమే దాని అమలుకు గీటురాయి.

అట్టడుగు స్థాయిలోని మహిళా యువజన స్వయం సహాయక సంఘాలతో మొదలుకొని ఉన్నత స్థాయిలో వుండే గ్రామీణ పేదరిక నిర్మూలనా సంఘం దాకా పలు సంస్థాగతమైన ప్రజా సంస్థల నిర్మాణం ప్రాజెక్టులో చేరి వున్నాయి.

తొలిదశ 'వెలుగు' 593.12 కోట్ల రూపాయల వ్యయంతో 10 లక్షల నిరుపేద కుటుంబాలలో 2000 సంవత్సరం నుంచి ఐదేండ్లలో అమలు జరుగుతుండగా, రెండోదశ వెలుగు - 1,486.00 కోట్ల రూపాయల ఖర్చుతో 20,00,000 నిరుపేద కుటుంబాలలో 2003 ఏప్రిల్ నుంచి ఐదేండ్ల

కాలంలో అమలు చేయ సంకల్పించారు.

2003-2004 సంవత్సరంలో తొలిదశ కార్యక్రమం క్రింద ఆరు జిల్లాల్లోని 10 లక్షల నిరుపేద కుటుంబాలపై 448 కోట్ల రూపాయలు మిగతా 16 జిల్లాల్లోని 20 లక్షల నిరుపేద కుటుంబాలపై 525 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు. ఇలా రెండు దశల్లో 864 మండలాలలోని మొత్తం 20 లక్షల నిరుపేద కుటుంబాలలో 'వెలుగు' ప్రసరించనున్నది.

అంగవైకల్యం వున్నవారు తమలో తాము పరస్పరం చేయూత కల్పించుకునే బృందాలుగా ఏర్పడానికి, సామూహిక పునరావాస కార్యక్రమాలకు, ఉపాధికల్పన మార్గంలో శిక్షణకు 'వెలుగు' దారిచూపుతుంది.

బియ్యం రుణం ఇచ్చే ప్రత్యేక పథకం 'వెలుగు' క్రింద తొలుదొలుత ఇక్కడే ప్రారంభించారు. ఇది నిరుపేదలకు ఆహార భద్రత కల్పిస్తున్నది. 40,000 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని 3 లక్షల 0నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగింది.

మహబూబ్‌నగర్, చిత్తూరు జిల్లాలలో దురాచారంగా వున్న 'జోగిను'లలో చైతన్యం కలిగించి, వారి పిల్లల అభ్యున్నతికి 'వెలుగు' ద్వారా కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. అన్ని జిల్లాలో వ్యవస్థీకృతం గాని మహిళలలో వారి హక్కుల కోసం పోరాడడానికి జాగృతులుగా తీర్చిదిద్దే కార్యక్రమాలు సతమతమయ్యే మహిళలు, బాలికల ఆరోగ్య రక్షణకు దోహదంచేసే శిబిరాలు నిర్వహించడం కూడా జరుగుతున్నది.






రైతు - మహిళా జన్మభూమి

## GOVERNMENT OF ANDHRA PRADESH

### ABSTRACT

Agriculture Action Plan 2003-04 Additional allocations-Approved-Orders-Issued

AGRICULTURE AND COOPERATION (FP.II) DEPARTMENT

**G.O.RT.No.495** Dated 10-06-2003

READ:

From C&DA, Lr.No.Plg.(3)213/2003, dated 31-5-2003.

**ORDER:-**

In the circumstances reported by COmmissioner & Director of Agriculture, A.P., Hyderabad in his letter read above, Government after careful examination hereby accord administrative sanction for additional allocations under various schcmes of Agriculture Action Plan 2003-04 as follows:-

| | | | |
|---|---|---|---|
| (1) | Seed subsidy | - | Rs. 2576.98 lakhs |
| (2) | Gypsum | - | Rs. 184.00 lakhs |
| (3) | Rythu Mithra Groups | - | Rs. 2000.00 lakhs |
| (4) | Micronutrients | - | Rs. 1000.00 lakhs |
| (5) | Farm Mechanization | - | Rs. 330.00 lakhs |
| | **Total** | | **Rs. 6090.98 lakhs** |

The Commissioner & Director of Agriculture, A.P., Hyderabad is requested to ensure that steps are taken for effective implementation of the programmes during the year 2003-04 itself.

The Expenditure shall be met from Central Market Fund for the above additional allocations for which orders will be issued by the Marketing Department separately.

This order issues with the concurrence of Secretary (R&E) (Finance (Expr.A&C) Department) vide their U.O.No. 4366 / FS (R&E) / 2003, dated 3-6-2003.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)**

**Dr. V.P. JAUHARI**
APC & PRL. SECRETARY TO GOVERNMENT

To
The Commissioner & Director of Agriculture, A.P., Hyderabad.
The Director of Marketing, Hyderabad.

**Copy to**

Agriculture and Co-operation (Mktg.II) Department.
Finance (Expr. A.&C.) Department.

// Forwarded By order //

**SECTION OFFICER**

## GOVERNMENT OF ANDHRA PRADESH
## ABSTRACT

Marketing Department - Agriculture Action Plan 2003-2004 - Additional allocation - Release of Rs.6090.98 lakhs from Central Market Fund / Agricultural Market Committee Funds - Orders - Issued.

Agriculture & Cooperation (MKTG.II) Department

**G.O.Ms.No.157** Dated: 19-6-2003

READ:

**ORDER:-**

In pursuance of the orders issued in the G.O. read above, Government, under Section 15 of A.P. (A.P. & L.S.) Market Act,1966 hereby accord sanction for an amount of Rs.6090.98 lakhs (Rupees sixty crores ninety lakhs and ninety eight thousand only) form the funds of the Agriculture Market Committees / Central Market Fund for the following purposes for the benefit of farmers in the State to improve production and cultural improvement of agriculture produce.

| | | | |
|---|---|---|---|
| (a) | Subsidy on seeds | - | Rs. 2576.98 lakhs |
| (b) | Gypsum | - | Rs. 184.00 lakhs |
| (c) | Rythu Mithra Groups | - | Rs. 2000.00 lakhs |
| (d) | Micronutrients | - | Rs. 1000.00 lakhs |
| (e) | Farm Mechanization | - | Rs. 330.00 lakhs |
| | **Total Rs.** | | **Rs. 6090.98 lakhs** |

2. The Director of Marketing, Hyderabad. is requested to pool up the funds from Agricultural Market Committees / Central Market Fund and to release the funds as sanctioned above and to place them at the disposal of Commissioner & Director of Agriculture.

3. The Commissioner & Director of Agriculture, Hyderabad. shall submit utilisation certificate to Director of Marketing on a monthly basis. The Commissioner & Director of Agriculture may reallocate of funds to Districts on the different components as per the requirement and necessity without exceeding this under ceiling.

4. This order issues with the concurrence of Finance Department vide their U.O.No.14962/A/115/EAC/A1/03, dated.19-06-2993.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)**

**S.BHALERAO**

PRINCIPAL SECRETARY TO GOVERNMENT.

To
The Director of Marketing, Hyderabad.
The Commissioner & Director of Agriculture, Hyderabad.

**Copy to:**
P.S. to Addl.Secretary to Chief Minister.
P.S. to Minister (Agriculture).
P.S. to Minister (Marketing).
P.S. to Prl.Secretary to Govt. (C&M), A&C.Dept.
P.S. to Secretary to Govt. (Agri.), A&C.Dept.
Finance Dept.
Stock File / Spare copies.

// Forwarded by order //

**SECTION OFFICER**





## GOVERNMENT OF ANDHRA PRADESH
## ABSTRACT

School Education Department - Distribution of 2,00,000 Bicycles for High Schools and Junior College Girls under "Soukaryam" scheme of Velugu - Orders - Issued.

SCHOOL EDUCATION (PROG.II-2) DEPARTMENT

**G.O.Ms.No.77** Dated 17-06-2003

**ORDER:-**

The Government of Andhra Pradesh have taken several initiatives to promote education in general and girls education in particular in order to achieve universalisation of education by 2005. In order to prevent drop out of girls at secondary stage the Government have undertaken several interventions. However, there are still a large number of habitations where a high school or a Junior College is not provided and students passing $7^{th}$ and 10th Classes have to go to distant villages for pursuing their secondary and Intermediate education. Therefore the mobility of adolescent girls has emerged as one of the major limiting factors in continuing schooling and Intermediate Education.

2. The Government have therefore, decided to provide mobility to girl children under the scheme "Soukaryam" to pursue their secondary education ($8^{th}$, $9^{th}$, and $10^{th}$) and Intermediate education. The scheme "Soukaryam" covers Government/Local Body/Aided High Schools and Government/Incentive/Aided Junior Colleges located in rural areas. The guidelines of the scheme are as below:-

**Selection of the beneficiaries:-**

1. Any women/parent/guardian belonging to a family below poverty line can make an application, giving the education particulars of her girl child, to the Village Organisation, which is a federation of all D.W.C.R.A. groups in the village.
2. All applications shall be scrutinized by the Village Organisation, with the active participation of all the D.W.C.R.A. leaders.
3. All proposals received by different Village Organisations shall be scrutinized by the School Education Committee of the concerned High School and two representatives of VIllage Organisations from the participating villages.
4. This Committee shall scrutinize the applications on the follwing criteria:-
   (a) All applications of children coming from villages beyond 2 KMs from the school shall be scrutinized first. All the girl students would be provided with a cycle.
   (b) If the applicants are more than the cycles to be provided, then the applications shall be ranked in the order of poverty ranking of the households and the poorer would be given preference.
   (c) Where applicants' poverty level is same and number of cycles to be given is less, then merit in the previous examination shall be taken into

consideration and higher meritorious children shall be given the cycle.

(d) After exhausting this group, other applicants (within 2 KMs) should be taken for scrutiny. The applicants of the same habitation where the school is located would be kept apart. For the remaining applications the selection procedure described above shall be followed i.e., poverty ranking and merit shall be adopted here also.

(e) After allotting cycles following the above method, if cycles are still left over then, the applicants of the same habitation should be considered following the poverty and then merit ranking in that order.

(f) In the case of Government Junior Colleges, girl students coming from more than 3 KMs. distance shall be given first priority. The rest of the procedure of selection would be the same as is for the High Schools.

(g) In the case of Government Junior Colleges, the selection committee shall comprise of the Principal, 2 Lecturers and representatives of the Mandal Samakhya.

(h) Orthopedically disabled girls should be provided with tricycle, if not covered under any other Government scheme.

(i) The Gram Sabha shall be utilized for identification of eligible Below Poverty Line families.

**Functions of State Level Committee :-** A state level committee shall be constituted to finalise the rates and the type (model) of the cycle manufactured by the reputed companies by following open tender system, the committee shall fix the entitlement fo the districts on pro-rate basis based on the enrolment of girls children in the schools.

**The District Level Committee:-** The District Level Committee would be headed by the District Collector. The Committee would decide the entitlement of the schools based on the strength of girl students from families below poverty line. The Committee would verify the quality of cycles and monitor the distribution and utilisation in the District.

**Role of Mandal Samakhya (M.S) and Village Organisation (V.O):-** Once the School Committee and the Jr. College committee finalise the selection of the girl students, the names shall be provided to the concerned V.O. or M.S. the V.O. or M.S. shall send a proposal to Project Director, Velugu/DRDA as a Community investment fund proposal for improving the social infrastructure (promoting girls education and bridging the gender equity). The funds from the Velugu project would be utilized to provide bicycles to girl students through the Mandal Samakhya or the Village Organisations.

**Monitoring of Implementation of the Scheme at School level:-** The School Committee shall monitor the attendance of the girl students provided with free bicycles under the scheme "Soukaryam" and if any such girl student drops out, the Village Organisation/Mandal Samakya can take the bicycle back and allot the same to other eligible girl student.



**Funding:-** Regarding the expenditure towards purchase and supply of 2,00,000 bicycles under the scheme "Soukaryam", the Chief Executive Officer, Velugu/ DPIP shall provide requisite budget from out of Velugu/DPIP project funds and initiate immediate action for implementation of the scheme.

However, in respect of areas not covered under Velugu project, the bicycles shall be purchased and supplied by COmmissioner and Director of School Education/ Commissioner, Intermediate Education as the case may be from out of their respective Budget Estimates for 2003-2004 under School and Higher Education Department respectively by way of re-appropriation only and no additional funds will be provided.

3. The Chief Executive Officer, Velugu/DPIP, Commissioner and Director of School Education and Commissioner of Intermediate Education, Hyderabad are requested to initiate immediate action to implement the scheme "Soukaryam" and report compliance to Givernment.

4. This order issues with the concurrence of Finance (EBS.VI) Department vide their U.O.No.4902/212/EBSVI)2003, dated 16-06-2003.

**(BYORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)**

**I.V. SUBBA RAO**

PRINCIPAL SECRETARY TO GOVERNMENT

## GOVERNMENT OF ANDHRA PRADESH

## ABSTRACT

Social Welfare Department-Rehabilitation of Jogins in the State-Orders-Issued.

SOCIAL WELFARE(POA.2) DEPARTMENT

**G.O.RT.No.284** Dated 16-06-2003

**ORDER:-**

The prevalence of the system of Jogins/Basavanis/Parvathis (which is a part of Devadasi system) was observed in the 9 Districts, Viz., Nellore, Kurnool, Ananthapur, Chittoor, Adilabad, Nizamabad, Karimnagar, Medak and Mahaboobnagar. The Government had initiated a number of measures to eradicate this practice and rehabilitate the Jogins. It is proposed to assist them by providing land based schemes or economic support programmes so as to enable them to come out of the age old system.

2. Government have decided to take necessary steps to rehabilitate all the balance Jogins. there are 2699 Jogins to be rehabilitated during 2003-04 in the abovesaid 9 districts. District-wise physical and financial targets are given in the Annexure-1.

3. An amount of Rs. 5.40 crore is required for rehabilitation of 2699 Jogins @ Rs.20,000/- per Jogin for taking up suitable economic support schemes. of this amount, Rs. 10,000/- per Jogin shall be provided as subsidy by the Commissioner of Social Welfare, A.P. Hyderabad and Rs. 10,000/- per Jogin shall be provided as loan component by the A.P.S.C.C.F.C.Ltd., Hyderabad.

4. The Commissioner of Social Welfare, A.P. Hyderabad is requested to send the reappropriation proposals to the Government in the current financial year at the appropriate time.

5. All the District Collectors are directed to rehabilitate balance Jogins by December,2003.

6. The Commissioner of Social Welfare, A.P., Hyderabad and Vice Chairman & Managing Director, Andhra Pradesh Scheduled Caste Cooperative Finance Corporation Limited, Hyderabad are directed to release the budget to the District Collectors as per need.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)**

**J.SATYANARAYANA,**

PRINCIPAL SECRETARY TO GOVERNMENT

## ANNEXURE-I TO G.O.Rt.No.284, DATED 16/06/2003.

### JOGIN REHABILITATION

District-wise (Physical & Financial) Action Plan (Rs. in Lakhs)

| Sl.No. | District | Target | |
|---|---|---|---|
| | | Physical | Financial |
| 01 | Nellore | 02 | 0.44 |
| 02 | Kurnool | 576 | 115.20 |
| 03 | Ananthapur | 212 | 42.40 |
| 04 | Adilabad | 229 | 45.80 |
| 05 | Nizamabad | 865 | 173.00 |
| 06 | Karimnagar | 316 | 63.20 |
| 07 | Medak | 164 | 32.80 |
| 08 | Mahaboobnagar | 335 | 67.00 |
| | **Total** | **2699** | **539.84** |

**J.SATYANARAYANA**

PRINCIPAL SECRETARY TO GOVERNEMNT





## GOVERNMENT OF ANDHRA PRADESH

### ABSTRACT

Housing Department-APSHCL-IAY (Up gradation) Programme Permission to take up 32187 houses under IAY (Up) Programme to Self Help Groups in Rural Areas under Gruhini Scheme for the years 2003-2004-Accorded-Orders-Issued.

Housing (U&IAY) Department

**G.O.Rt.No.185** Dated : 12-6-2003

Read the following

1. Govt. Lr. No.5575/U&IAY - A2 /2002-2 Housing (U&IAY) Department DT 17/12/2002.
2. From the Managing Director, APSHCL, HYDERABAD Lr.No.1762/APSIICL/AE3/03, Dated: 27/3/2003.
3. From the Managing Director, APSHCL, Hyderabad.Lr.No. 1762/APSHCL/AE3/02, Dated. 30/4/03.

**ORDER**

In the circumstances reported by the Managing Director, A.P. State Housing Corporation Limited in the references 2nd and 3rd read above, Government after careful examination of the proposal hereby accord permission to take up 32,187 houses under IAY (UP) Programme to Self Help Groups in rural areas under Gruhini Scheme for the year 2003-2004.

The Managing Director, A.P., State Housing Corporation Limited, Hyderabad is therefore requested to take action accordingly.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)**

**T.K.DEWAN**

PRINCIPAL SECRETARY TO GOVERNMENT

## GOVERNMENT OF ANDHRA PRADESH

### ABSTRACT

MINORITIES WELFARE DEPARTMENT - Economic Assistance to Self Help Women Groups - Orders - Issued.

MINORITIES WELFARE (MFC) DEPARTMENT

**G.O.RT.NO.396.** Dated: 31/05/2003

Read::

G.O.RT.No.236 M.W. (MFC) Dept., Dt. 10/04/2003.

**ORDER :**

Government have reviewed the Scheme of APP and SEP and have decided that Economic Assistance be provided to 10,000 Women from out of the Self Help Groups (DOMWUA) duly providing training under the trades opted by them. Accordingly, Government hereby order that 10,000 Women from out of the Self Help Groups (DOMWUA) shall be trained under the trades opted by them through Jan Shikshan Samsthan APITCO wherever necessary and after training each trainee shall be given a sum of Rs.5,000/- (Rupees five thousand only) as direct loan.

2. The Managing Director, A.P., State Minorities Finance Corporation shall fix the physical targets for each district with reference to Minority population on prorata basis and the guidelines for identification of beneficiaries besides modalities to provide training through Jan Shikshan Samsthan/APITCO as the case may be.

3. The Managing Director, A.P., State Minorities Finance Corporation shall take immediate action for implementation of orders contained in para (2) above and submit the monthly progress by 5th of succeeding month commencing from July,2003.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)**

**PAUL BHUYAN,**
PRINCIPAL SECRETARY TO GOVERNMENT



